
# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 21, మే 2025 | 16 పేజీలు



## ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ

జిల్లా కలెక్టర్ హనుమంతరావు

5లో...





# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**మహిళలనుకుంటే సాధించలేనిదేది లేదు**

**రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి చెక్కుల పంపిణీ**

సౌర శక్తి వినియోగంతో విద్యుత్ ఉత్పత్తి చేసి ఆదాయం సంపాదించుకునేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా నల్గొండ జిల్లా కట్టంగూరు మండలం, ఐటిపాములలో మహిళ స్వయం సహాయక సంఘాల సభ్యులతో సోలార్ బ్యాటరీ యూనిట్లు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన ఐటిపాములలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో స్వబాగ్స్ ల్యాబ్స్ ద్వారా ఏర్పాటుచేసిన స్వచ్ఛ శక్తి ఆఫ్ గ్రిడ్ కో ఆపరేటివ్ సోలార్ బ్యాటరీ యూనిట్లను ప్రారంభించడమే కాకుండా, స్వచ్ఛ శక్తి కేంద్రం, మహిళా సంఘాల మధ్య కుదిరిన ఒప్పంద పత్రాలను అందజేశారు.

**కట్టంగూర్, మే 20, ప్రభాతవార్త**

మహిళలనుకుంటే సాధించలేనిది ఇది లేదని,మహిళలు వంటింటికే పరిమితం కాదని మంత్రి అన్నారు. అభివృద్ధి చెందిన అమెరికా, జపాన్ లాంటి దేశాలు న్యూక్లియర్ ,థర్మల్ విద్యుత్తును పక్కన పెట్టి సోలార్ ద్వారా విద్యుత్ ఉత్పత్తికి వెళుతున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు ఇంటి వద్దనుండే ఆదాయం పొందేందుకు సోలార్ విద్యుత్తు యూనిట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి హయాంలో మహిళలను లక్షాధికారులుగా చేయాలనే తలంపుతో ఆర్థిక సాయం అందించడం జరిగిందని, అదే సమయంలో తాను శాసన సభ్యుడిగా

2లో..

# కొలువుదీరనున్న.. జీపీఓలు

## నియామక ప్రక్రియ వేగవంతం

**జూన్ 2 నుండి భూభారతి చట్టం అమలు**

**పూర్తయిన దరఖాస్తుల పరిశీలన**


**ప్రభుత్వానికి నివేదికలు పంపిన అధికారులు**

**నిబంధనల ప్రకారం నియామకాలు**

**ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట) :** రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో భాగంగా వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతుంది. ధరణితో ఎన్నో సమస్యలను రైతులు ఎదుర్కొన్నారు. నేటికీ పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయి. ధరణితో వస్తున్న ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త చట్టమైన భూభారతికి శ్రీకారం చుట్టింది. జూన్ 2న ఈ చట్టం అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలో గ్రామస్థాయి నుండి భూ సమస్యలు పరిష్కరించే నిమిత్తం ప్రభుత్వము చర్యలు చేపట్టింది.

భూభారతి ద్వారా భూ సమస్యలను సత్వర పరిష్కారమే ధ్యేయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఎక్కడ కూడా రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడవద్దని కష్టపడి

2లో..







2లో..

# కల్తీ విత్తనాలు అమ్మితే.. కఠిన చర్యలు

**టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలి**

**కలెక్టర్ తేజస్ నందలాల్**

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)**

కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీస్ డిపార్ట్మెంట్ , విత్తన డీలర్లకు నకిలీ విత్తన అమ్మకాలపై నివారణ చర్యల నిమిత్తం జిల్లా సీడ్ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు వానాకాలం 2025 26 సంవత్సరానికి గాను వ్యవసాయ శాఖ తరపున ముందస్తు ప్లానింగ్ లో భాగంగా సూర్యాపేట జిల్లాలోని విత్తన డీలర్లకు విత్తనాలు అందుబాటులో ఉంచవలసిందిగా కోరుతూ, నకిలీ విత్తనాలు అమ్మకుండా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో తీసుకొస్తూ గ్రామాలలో నకిలీ విత్తనాలు తీసుకో వచ్చినట్లు గమనించినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 కు సమాచారం అందించాలని అలాగే నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పిడి యాక్ట్ కూడా పెట్టాలని టాస్క్ ఫోర్స్ టీం లకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ శాఖ

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)

మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.350 కోట్ల బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో కోటి మంది మహిళల ను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని, స్వశక్తితో మహిళలు పైకి రావాలనే ఉద్దేశంతో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 50 మంది స్వయం సహాయక మహిళలకు 50 లక్షల రూపాయలను ఇచ్చి యూనిట్లు ఏర్పాటు చేసినట్లువెల్లడించారు. అలాగే త్వరలోనే ఈ 50 మంది మహిళలకు బ్యాంకుల ద్వారా రూ.3లక్షల చొప్పున బ్యాంకు రుణాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద నిరుద్యోగ యువతకు ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయలు చొప్పున జూన్ 2 న స్వయం ఉపాధి కై ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. రానున్న రెండు నెలల్లో ఐటిపాముల మాదిరిగానే నల్గొండ మండలం, చర్లపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేసి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ రెండు గ్రామాలను తెలంగాణలోని ఇతర ప్రాంతాల వారు వచ్చి చూసే విధంగా తీర్చిదిద్దనున్నామని చెప్పారు. అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడమే కాకుండా, మహిళలు, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు. ఒక్కొక్కటి ఐదు లక్షల రూపాయలతో నిర్మించనున్న ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా ఐటిపాములకు 100 ఇండ్లు మంజూరు




చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మంత్రి మహిళలకు 10 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అంతేకాక స్వచ్ఛ శక్తి కేంద్రం ,మహిళా సంఘాల మధ్య కుదిరిన ఒప్పంద పాత్రాలను అందజేశారు. నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మహిళలు ఇంట్లో కూర్చుని సోలార్ విద్యుత్ యూనిట్ల ద్వారా నెలకి కనీసం రూ.2వేల ఆదాయం సంపాదించవచ్చన్నారు. ఐటిపాములలో ప్రభుత్వం ద్వారా కోటి రూపాయలపైనే అభివృద్ధి కార్యక్రమా లు చేపట్టడం జరిగిందని, అంతేకాక అడిగిన వెంటనే రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 100 కోట్ల రూపాయల ఐటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ ను మంజూరు చేయించారని, పైపులైన్ పనులు వేగంగా జరుగుతు న్నట్లు ఆయన వెల్లడించారు.70 కోట్ల రూపాయలతో మూసి వరకు కెనాల్ లైనింగ్ పనులు నడుస్తున్నాయని చెప్పారు. స్వచ్ఛ శక్తి కేంద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్తు యూనిట్లకు కోతుల బెడద లేకుండా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలోని 50 మంది మహిళలతో పాటు, ఇతరులను సోలార్ విద్యుత్ యూనిట్ల ఏర్పాటుపై ప్రోత్సహించాల న్నారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు కాలు బయట పెట్టకుండా ఇంటి నుండే ఆదాయాన్ని సంపాదించేలా సోలార్ విద్యుత్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఐటిటి ద్వారా ఈ బ్యాటరీ చార్జింగ్ విషయాలను తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ సోలార్ విద్యుత్తు బ్యాటరీ జీవితకాలం సుమారు 10 సంవత్సరాలు ఉంటుందని, 3000 సైకిల్స్ ఈ బ్యాటరీ పని చేస్తుందని దశాబ్ద కాలం వరకు బ్యాటరీ మార్చాల్సిన అవసరం లేదని అన్నారు.సోలార్ విద్యుత్ బ్యాటరీ యూనిట్లను జాగ్రత్తగా భద్రపరచుకునే బాధ్యత మహిళలపై ఆధారపడి ఉందని, ముఖ్యంగా ప్రతికూల వాతావరణంలో జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. ఐటిపాములలో ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ బ్యాటరీలను ఇన్స్టిట్యూషనలైజేషన్ చేసేందుకు ముందుకు తీసుకెళ్తామన్నారు. 100, 200 మీటర్ల పరిధిలో ఉన్న ఇంటి యజమానులను సైతం ఒకే గొడుగు కిందకు తీసుకొస్తామని, 50 మందితోపాటు గ్రామంలోని తక్కిన మహిళలను బ్యాటరీ ఏర్పాటులో భాగస్వాములను చేస్తామన్నారు. అలాగే జిల్లాలోని మరో గ్రామంలో సోలార్ విద్యుత్తు బ్యాటరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మాజీ శాసన సభ్యులు నంద్యాల నరసింహారెడ్డి మాట్లాడుతూ సౌర శక్తిని విద్యుత్తులోకి మార్చడం ద్వారా ఆదాయం పొందవచ్చని, అలాంటి యూనిట్ ఐటిపాములకే పరిమితం కాకుండా జాతీయ రహదారిపై ఇతర గ్రామాలలో ఏర్పాటు చేసి అందరికీ ఉపయోగపడేలా చేయాలని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా దీన్ని విస్తరించాలని కోరారు. స్వచ్ఛ శక్తి కేంద్రం సీఈఓ సుధాకర్ మాట్లాడుతూ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి 50 మంది మహిళలకు 50 లక్షల రూపాయలు అందించి ఏర్పాటుచేసిన సోలార్ విద్యుత్ బ్యాటరీ దేశంలోనే మొదటిదని, సూర్యశక్తిని వినియోగించుకుని ఆదాయం సంపాదించుకునేందుకు ఇది మంచి అవకాశం అని అన్నారు.ఈ బ్యాటరీ ద్వారా ఎలక్ట్రిక్ వాహనాలు, అలాగే విద్యుత్ కు బదులుగా బ్యాటరీల వినియోగించుకోవచ్చు అన్నారు.

దీంతోపాటు పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్యం నివారించేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.మహిళలు చౌగోని సైదమ్మ, ఎల్లమ్మ, తదితరులు మాట్లాడారు. డిసిఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్ రెడ్డి, ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, తహశీల్దార్ గుగులోతు ప్రసాద్, మండల విద్యాధికారి ఎ. అంజయ్య, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్ కొండ లింగస్వామిగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, బెజవాడ సైదులు ముత్యాల లింగయ్య పాల్గొన్నారు.

# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

పథకాల పైన మండల వ్యవసాయ అధికారులకు విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను ఫార్మర్ రిజిస్ట్రీ ప్రోగ్రాంలో అందర్నీ పాల్గొని అందరు కూడా ఈ ఫార్మర్ ఐడిని పొందవలసిందిగా ఆదేశించారు. ఈ ఐడి ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ పథకాలకు అర్హులవుతారు కాబట్టి జిల్లాలోని అందరూ రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి వద్దకు వెళ్లి ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసుకో వాల్సిందిగా కలెక్టర్ కోరారు. సబ్సిడీపై జిలుగు విత్తనాలు సూర్యాపేట జిల్లాకు 1500 కింటాలు 50!! సబ్సిడీపై సరఫరాకు సిద్ధంగా ఉన్నవని ఇట్టి విత్తనాలను మండల వ్యవసా య అధికారి సూచించినటువంటి సేల్ పాయింట్స్ వద్ద తీసుకోవలసినదిగా రైతలకు కలెక్టర్ కోరారు .వానకాలం సీజన్ కు సరిపడా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచవలసిందిగా కలెక్టర్ వ్యవసాయ శాఖను ఆదేశించారు .హార్టికల్చర్ డిపార్ట్మెంట్ , అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కోసము రైతులను ఎంపిక చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి , జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య , కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, సూర్యాపేట జిల్లా విత్తన డీలర్లు , ఆర్టికల్చర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొలువుదీరనున్న జిపిఓలు

(మొదటి పేజీ తరువాయి..)

సంపాదించుకున్న పట్టా భూమి వారికే చెందాలని పల సాయం పొందాలని ఉద్దేశంతో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంపై ఫోకస్ పెట్టారు. ఈ నేపథ్యంలోనే గత ప్రభుత్వము రద్దు చేసిన వీఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్ధరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ధరణిని బంగాళాఖాతంలో పడవేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ నిలుపుకుంది. అదేవిధంగా రెవెన్యూ వ్యవస్థకు మూల స్తంభమైన వీఆర్వోల వ్యవస్థను కూడా పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టింది. జూన్ 2 నాటికి గ్రామ పాలన అధికారుల(జిపిఓ) ల నియామకాన్ని పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వము ప్రక్రియను వేగవంతం చేసింది. ఈ క్రమంలో అర్హత ఉన్న పూర్వ విఆర్వోలు, వి ఆర్ ఏ లను జిపివోలుగా నియమించాలని ప్రభుత్వము నిర్ణయించింది. దరఖాస్తులను కూడా స్వీకరించారు. సూర్యాపేట జిల్లాలో ఎంతమంది పూర్వ విఆర్వోలు, వీఆర్ఏలు ఉన్నారు వివరాలు తీసుకున్నారు. జిపిఓ పోస్టుల్లో చేరేందుకు ఎంతమంది ఆసక్తి చూపుతున్నారు అనే విషయాన్ని కూడా అధికారులు తెలుసుకున్నారు. సూర్యాపేట జిల్లాలో 238 మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీఆర్వోలు 99, వీఆర్ఏలు 93 మంది దరఖాస్తులు చేసుకున్న వారిలో ఉన్నారు. 46 దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి. ప్రభుత్వము జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారము జిపిఓ పోస్టులకు దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకున్నారు. గతంలో విఆర్ఓ వీఆర్ఏలుగా పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇస్తూ నియామక ప్రక్రియను వేగవంతం చేశారు. డిగ్రీ, ఇంటర్మీడియట్ పూర్తి చేయడంతో పాటు ఐదు సంవత్సరాల సర్వీస్ ఉన్న వారందరికీ అధికారులు ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వము 2022 ఆగస్టు 22న వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిన సంగతి తెలిసిందే. వారందరినీ వివిధ శాఖలలో సర్దుబాటు చేశారు. విద్య, వైద్య, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, సివిల్ సప్లై తదితర శాఖలలో విఆర్ఓ లను సర్దుబాటు చేసిన సంగతి తెలిసిందే. వివిధ శాఖల్లో, పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న పూర్వ విఆర్వోలను జిల్లాలకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గ్రామ పాలనాధికారి పోస్టులకు ఇతర శాఖలో విధులు నిర్వహిస్తున్న వారికి అవకాశం కల్పిస్తున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న వారంతా జిపివోలుగా వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. గతంలో పనిచేసిన వీఆర్వోలు వీఆర్ఏలు డిగ్రీ ఎంతమంది పూర్తి చేశారు ఇంటర్మీడియట్ ఎంతమంది చదువుకున్నారు తదితర విద్యా అర్హతలను సేకరించి నివేదికలను ప్రభుత్వానికి పంపారు. ఈ నెలాఖరులోగా వారికి పరీక్ష నిర్వహించి అర్హత ఉన్న వారందరినీ జిపిఓలుగా నియమించి గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామస్థాయిలోనే భూ సమస్యల పరిష్కారానికి కృషి చేసేలా భూభారత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసే బాధ్యత కూడా వారికి అప్పగించనున్నారు. ఒక్కొక్క గ్రామానికి ఒక జిపిఓను నియమించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 279 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. నల్లగొండ జిల్లాలో 868 గ్రామపంచాయతీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 428 గ్రామపంచాయతీలు ఉన్నాయి. గ్రామాల్లో భూములు, భూ సమస్యలపై గతంలో పనిచేసిన వీఆర్వోలకు పూర్తిస్థాయి అవగాహన ఉండటంతో తిరిగి వారిని నియమించి భూ భారతి చట్టాన్ని అమలు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇది ఇలా ఉండగా రాష్ట్రంలోని 10,956 గ్రామాలకు ఒక్కొక్క రెవిన్యూ అధికారిని నియమిస్తారు. వీరంతా జూన్ రెండు నాటికి ఆయా గ్రామాల్లో విధులను ప్రారంభిస్తారు. భూభారతి అమలులో భాగంగా తొలుత ఎంపిక చేసిన నాలుగు జిల్లాల్లోని నాలుగు మండలాల్లో రైతుల నుంచి 13వేల దరఖాస్తులు స్వీకరించారు. వాటన్నిటిని పరిష్కరించి జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు భూపత్రాలు అందజేయనున్నారు.

రెండో విడతలో 28 జిల్లాల్లోని 28 మండలాలను రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేశారు. దరఖాస్తులను స్వీకరించి పరిష్కరిస్తున్నారు. ఇది ఇలా ఉండగా భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాప్ జత చేయటము తప్పనిసరి చేసిన నేపథ్యంలో లైసెన్సుడు సర్వేయర్ల ఎంపిక చేపట్టారు. ఎంపికైన వారికి ఈనెల 26 నుంచి శిక్షణ ఇవ్వనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 5000 మంది లైసెన్స్ సర్వేయర్లను నియమించేందుకు ప్రభుత్వము నిర్ణయించి దరఖాస్తులు స్వీకరించగా ఈనెల 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా10,031 దరఖాస్తులు వచ్చాయి. ఎంపికైన వారికి తెలంగాణ సర్వే ట్రైనింగ్ అకాడమీలో రెండు నెలలపాటు శిక్షణ ఇస్తారు. లైసెన్సుడు సర్వేయర్లను నియమించడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు భూవివాదాలు పరిష్కారం కానున్నాయి. రెవెన్యూ వ్యవస్థలో లైసెన్స్ సర్వేల నియామకము మరో సంస్కరణగా పేర్కొనవచ్చు. ఇక గ్రామాల్లో గ్రామపటాల డిజిటలైజేషన్ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల సర్వే రికార్డులు పక్కాగా ఉండేందుకు కాలానుగుణంగా అప్డేట్ చేసేలా విలేజ్ మ్యాపులు రూపొందించనున్నారు. పైలెట్ పద్ధతిలో గ్రామ పటాల డిజిటలైజేషన్ ప్రారంభించనున్నారు.

భూముల రీ సర్వే లాంటి కీలక ప్రక్రియలను పైలెట్ పద్ధతిలో అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వము గ్రామీణ ప్రాంతాలకు చెందిన రెవెన్యూ రికార్డులను డిజిటలైజేషన్ చేసే దిశగా చర్యలు చేపట్టింది. తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్స్ సెంటర్ ద్వారా సర్వే రికార్డుల డిజిటలైజేషన్ను కూడా పైలెట్ పద్ధతిలో ప్రభుత్వము అమలు చేయనుంది. త్వరలోనే ప్రారంభం కానున్న గ్రామ పటాల డిజిటలైజేషన్ నిమిత్తము రాష్ట్రంలోని మూడు గ్రామాలను ఎంపిక చేశారు. మొదట విడతగా నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండలం కేంద్రం, జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని తక్కలపల్లి గ్రామం, ఖమ్మం జిల్లా కల్లూరు మండలం లోని పెద్ద కోరుకొండి గ్రామాల పటాలను డిజిటలైజేషన్ చేయనున్నారు.

గ్రామాల్లో భూములకు సంబంధించి పక్కా సమాచారాన్ని తక్కువ ఖర్చుతో వేగంగా పొందవచ్చని రెవెన్యూ శాఖ అధికారులు అంటున్నారు. రికార్డుల భద్రతతో పాటు కాలాను ప్రకారము అప్డేట్ చేసేందుకు వీలుగా రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఏది ఏమైనాప్పటికీ రెవెన్యూ శాఖలో ఈ ఏడాది కొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టి అమలు చేసేందుకు ప్రభుత్వము అడుగులు వేస్తుంది. దీంతో రైతుల సమస్యలు తీరనున్నాయి.

# ప్రతి పంచాయతీలో 600 మొక్కలు నాటాలి



**చండూరు రూరల్,20మే,(ప్రభాతవార్త):** ప్రతి గ్రామ పంచాయతీలో 600 మొక్కలు నాటాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్‌రెడ్డి సూచించారు.మంగళవారం చండూరు మండలంలోగల కస్తాల గ్రామపంచాయతీ పరిధిలో ఆయన గ్రామపంచాయతీ కార్యదర్శులకు,ఉపాధి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో 600 మొక్కలు నాటాలని ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా గ్రామస్థాయిలో మొక్కల ఎంపిక,వాటి సంరక్షణ,నీటి సరఫరా,తదితర అంశాలపై కార్యాచరణ రూపొందించుకోవాలని ప్రజల భాగస్వామ్యంతో మొక్కల పెంపకాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.గ్రామాల్లో హరిత విప్లవాన్ని తీసుకురావడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు.అదేవిదంగా గ్రామ పంచాయతీ అధికారులు,వాలంటీర్లు,స్థానిక యువత పాల్గొనాలని,మొక్కలు నాటిన తరువాత వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని శేఖర్‌రెడ్డి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో బండారు యాదగిరి,ఏపివో శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్లు,పంచాయతీ సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# పశువైద్య కేంద్రం ముందు రైతుల నిరసన



**చింతపల్లి,20మే,(ప్రభాతవార్త):** మండలంలోని పశువైద్యశాల పరిస్థితి దయనీయంగా మారింది.మూగజీవాలకు సరైనన వైద్యం అందకపోవడంతో రోగాలబారినపడి పశువులు చనిపోతున్నా పట్టించుకోవడంలేదని మంగళవారం యాదవసంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువులకు సరైనన వైద్యం అందక పశుపోషణపై ఆధారనపడిన రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.గొర్రెలు,ఆవులు,గేదెలను,సేధ్యం చేసే ఎద్దులను వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకొస్తే సిబ్బంది అందుబాటులో ఉండటంలేరని ఆరోపించారు.ఒకవేళ వైద్యంఅందాలంటే ప్రైవేట్ మెడికల్ షాపులలో మందులు తీసుకొస్తే తప్ప వైద్యం అందించే దుస్థితి ఏర్పడిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పశువులకు వైద్యసేవలు అందించలేనప్పుడు ఆసుపత్రి మూసివేయాలని రైతులు నిరసన తెలిపారు.ఉన్న ఒక్క పశువైద్యాధికారిని చెక్‌పోస్టువద్ద డ్యూటి వేయడంతో పశువులకు వైద్యం అందక మృతి చెందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు నేతాల సైదేశ్వర్‌యాదవ్,శివర్ల రమేష్,గంగల వెంకటయ్య, కడారి మల్లయ్య,గిరి, సత్యం,శ్రీను, కడారి శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లలకు బిఆర్ఎస్ ఆదరణ



**గట్టుప్పల్,20మే,(ప్రభాతవార్త):** బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్త వల్లపు మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.కాగా మృతుడి తండ్రి చంద్రయ్య ప్రస్తుతం ఇద్దరు చిన్నారులను పోషించే బాధ్యత భుజాలపై వేసుకున్నారు.మల్లేష్ మరణంతో పిల్లలు అనాథలుగా మారిన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీవారు మానవత్వాన్ని చాటారు.గట్టుప్పల్ మాజీ జెడ్పీటిసి కర్నాటి వెంకటేశం, రూ.10వేలు,రాష్ట్ర నాయకులు మద్ది ప్రవీణ్‌కుమార్ రెడ్డి రూ.5వేలు, సీనియర్ నాయకులు రావుల ఐలయ్య రూ.5వేలు,గ్రామశాఖ అధ్యక్షుడు రుద్రగోని వెంకటేశం,1500,వనం రమేష్ రూ.1వెయ్యి,ఉప సర్పంచ్ భీమనపల్లి సైదులు రూ.వెయ్యి,మైల వెంకటేశం 1వెయ్యి, భీమనపల్లి అచ్చయ్య రూ.500 ఇలా మొత్తం రూ.25వేల ఆర్థిక సహాయాన్ని మల్లేష్ పిల్లలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భీమనపల్లి ప్రవీణ్;యువజన అధ్యక్షుడు భీమనపల్లి రాజు,సీనియర్ నాయకులు వరికుప్పల పెద్ద పాపయ్య,తదితరులు పాల్గొన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు మాట్లాడుతూ ఏ సమస్య వచ్చినా బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని, మనవలసినంతగా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి



**గట్టుప్పల్,20మే,(ప్రభాతవార్త):** గట్టుప్పల మండలం అంతంపేట గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలం ఇచ్చి,ఇందిరమ్మ పథకంలో ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఎమ్మార్వో రాములను కలిసి ఈ అంశాలపై వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం సర్వే నెంబర్ 6/ఉ పరిధిలో 150మంది నిరుపేదలకు ఇండ్ల స్థలాలకు పట్టాలు మంజూరుచేసినప్పటికీ అధికారులు లబ్దిదారులను ఆ భూముల వద్దకు వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.1999లో ఇచ్చిన హామీ మేరకు డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించాలని అప్పటి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదన్నారు.భూములు ఇచ్చినా మౌలిక వసతుల కొరత కారణంగా ఇండ్ల నిర్మాణం జరగలేదని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని,స్థలాలను పూర్తిగా అందించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని బండ శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల్ టౌన్ కార్యదర్శి కర్నాటి సుధాకర్,అంతంపేట గ్రామశాఖ కార్యదర్శి రాచమల్ల వెంకట్‌రెడ్డి,నాయకులు తెలుసూరి సైదులు,సురిగి యాదయ్య,ఐతరాజు కలమ్మ, చొప్పరి లక్ష్మమ్మ,మాదగోని కోటమ్మ, సురిగి బక్కయ్య,చొప్పరి లక్ష్మయ్య,సురిగి సైదులు, సత్తమ్మ, నరసింహ,శ్రీరాములు, పాల్గొన్నారు.

# బిజెపి మండల కమిటీ నియామకం



**చండూరు రూరల్,20మే,(ప్రభాతవార్త):** భారతీయ జనతాపార్టీ చండూరు మండల అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని మంగళవారం ప్రకటించారు.ఉపాధ్యక్షులుగా బరిగెల యశోద,జెట్టి యాదయ్య యాదవ్, నలపరాజు యాదగిరి,బుర్కల కృష్ణయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శులుగా పడసనబోయిన శ్రీను,ఆవుల అశోక్‌యాదవ్,కార్యదర్శులుగా దాసరి శోభ, బోయపల్లి సాయికుమార్‌గౌడ్, ఏనుగు వినోద్‌రెడ్డి,ఇరిగి శివ,కోశాధికారిగా నల్ల సుజాతలను జిల్లా పార్టీ ఆదేశాలమేరకు బిజెపి చండూరు మండల నూతన కమిటీని ప్రకటించడం జరిగిందని తెలిపారు.రోబోయే రోజుల్లో దేశం,ధర్మంకోసం పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేదిశగా నూతనంగా నియమితులైన మండల కమిటీ సభ్యులు పని చేస్తారని ఆశిస్తూ, కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియ జేస్తున్నామన్నారు.పార్టీకోసం కష్టపడి పనిచేసేవారికి తగిన గుర్తింపు ఉంటుందని, మిగతా పార్టీ బాధ్యతలు త్వరలోనే జిల్లా .పార్టీ ఆదేశాలతో నియమిస్తామని తెలిపారు.

# రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

**భువనగిరి రూరల్ మే 20 ప్రభాతవార్త**

:గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన ఘటన సోమవారం రాత్రి భువనగిరి రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు భువనగిరి రైల్వే స్టేషన్ యార్డ్ ప్లాట్ ఫారం 2 ప్రక్కన దిగువ లైన్ లో రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు అతని వయస్సు సుమారు 45 ఉంటుందని, రైలు బండిలో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు జారి పడి మరణించి ఉంటాడని నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. అతని ఆచూకీ గురించి ఎడమ వైపు చాతి పై భాగంలో అమ్మ లక్షి ్మ అని టాటూతోపాటు నీలం కలర్ జీన్స్ ప్యాంట్ కలిగి ఉన్నాడని, మృతదేహాన్ని భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ గదిలో భద్రపరచడమైనది. ఆచూకీ వివరాలు తెలిసినవారు రైల్వే పోలీస్ జె. కృష్ణారావు 9848222169 !! 8712568454 లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

**మోటకొండూర్ మే 20 ప్రభాతవార్త**



మ్తండల పరిధిలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామనికి చెందిన పిట్ల పద్మ సోమవారం రోజు కాటపల్లి బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి మరణించడంతో మంగళవారం పిట్ల పద్మ అంతిమయాత్రలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు య్నెల్లల సంజీవరెడ్డి పాల్గొని పద్మ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో తనతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి సంజీవరెడ్డి , గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నునేముంతల సంతోష్,నాయకులు నెమ్మని సుబ్రహ్మణ్యం, ఒర్సు యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత పటిష్టత కోసం ప్రత్యేక సమావేశం



**రాజపేట, మే 20 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రంలో అతిథి గృహంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పటిష్టత కొరకు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్లు, డిసిసి అధ్యక్షుడు అందేం సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ మరింత బలోపేత దిశగా వెళ్లాల్సిందని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నెమలి మహేందర్ గౌడ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఇంజ నరేష్, రెడ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# భార్యను కొట్టి చంపిన భర్తకు పదేళ్ల జైలుశిక్ష రూ.37 వేల జరిమానా

**సంస్థాన్‌నారాయణపురం, మే 20 ప్రభాతవార్త**



భార్యను కొట్టి చంపిన కేసులో చిల్లాపురం గ్రామానికి చెందిన పెట్టుగల్ల ఈశ్వర్(35)కు భువనగిరి జిల్లా కోర్టు 10 జైలు శిక్షతో పాటు రూ.37 వేల జరిమానా విధించినట్లు నారాయణపురం ఎస్ఐ జగన్ తెలిపారు. 2009లో చౌటుప్పల్ మండలం జైకేసారం గ్రామానికి చెందిన కంచర్ల మారయ్య కుమార్తె సంతోష(30)ను ఈశ్వర్‌కు ఇచ్చి వివాహం చేశారు. పదేళ్ల పాటు సజావుగా సాగిన కాపురంలో వీరికి ఒక కుమారుడు, కుమార్తెలు కలరు. అనంతరం అదనపు కట్నం కోసం అత్తా, మామ, భార్తలు నిత్యం వేధింపులకు గురి చేస్తూ గత 2020 డిసెంబర్ 19వ తేదీన ఈశ్వర్ తన భార్య సంతోషను కుటుంబ సభ్యులతో కలిసి కొట్టి పంచారని మృతురాలి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు వాపోద వాదలన తర్వాత జడ్జీ ఈ మేరకు పదేళ్ల జైలుశిక్షతో పాటు జరిమానా విధించినట్లు తెలిపారు.

# భూ సేకరణకు రైతులు సహకరించాలి

**చింతపల్లి,20మే,(ప్రభాతవార్త):** ప్రభుత్వం చేపడుతున్న శివన్నగూడెం ప్రాజెక్టు ముంపునకు గురైన చర్లగూడెం గ్రామంలో భూములు,ఇండ్లు కోల్పోయే రైతులకు,ప్రజలకు పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం భూ సేకరణ చేపడుతుందని, ఇందుకు రైతులు సహకరించాలని ఆర్డీవో రమణారెడ్డి కోరారు. మంగళవారం వర్కలా గ్రామంలో సర్వేనెంబర్ 173లో భూ సేకరణ చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని,భూసేకరణ చేసేందుకు గ్రామంలోని రైతుల అభిప్రాయాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమాకాంత్ శర్మ,ఆర్ఐ రామారావు,గ్రామకార్యదర్శి బాలు,సర్వేయర్ రతన్‌లాల్,రెవెన్యూ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి



*కోదాడ, మే 20, ప్రభాతవార్త:*

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. ఈనెల 3,4 తేదీలలో హైదరాబాదులో జరిగిన తెలంగాణ ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో పట్టణానికి చెందిన ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన 12 మంది క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోచ్ పాలడుగు ఖ్యాతితో కలిసి క్రీడాకారులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. అదేవిధంగా ఈ నెలలో బీహార్ రాష్ట్రం రాజ్ గిరిలో జరిగిన ఖేలో ఇండియా యూత్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి టెక్నికల్ అఫీషియల్ గా ఖ్యాతి స్పోర్ట్స్ అకాడమీ కోచ్ పాలడుగు ఖ్యాతిని ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ అపాయింట్ చేసిన సందర్భంగా ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు ఎస్ ఆర్ కె మూర్తి, మేకల వెంకట్రావు, మల్లికార్జున్ రెడ్డి, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ ఒరుగంటి కిట్టు, కోచ్ లు పాలడుగు ఖ్యాతి, శివ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి



*అనంతగిరి మే 20 ప్రభాత వార్త:*

ఉపాధ్యాయ వృత్తి నైపుణ్యాలను మెరుగుపరుచుకొని ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఐదు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించబడ్డాయని మండల విద్యాధికారి తల్లాడ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మండలానికి చెందిన ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు ఉపాధ్యాయులు ఐదు రోజుల శిక్షణలో పాల్గొని విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పురుషోత్తమరావు, ఖిల్లవరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ లక్ష్మి నరసయ్య, సబ్జెక్ట్ ఆర్ పి లు విప్పర్ల రమేష్, రామినేని సతీష్, మల్లేపల్లి శేఖర్, నాగేందర్, రెడ్డి, శ్రీనివాస్, మీరావలి, ఏడుకొండలు, రంగయ్య వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోధన మెరుగుపరిచేందుకే శిక్షణ తరగతులు



*మునగాల మే 20 ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన మెరుగుపరిచేందుకే శిక్షణ తరగతులను ఎంఈఓ పిడతల .వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభించారు. మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన మార్పులు చోటు చేసుకునేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. గతంలో మాదిరి కాకుండా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల నడిపించే విధంగా ఉపాధ్యాయులు కంకణం కట్టుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెరగాలంటే విద్యాబోధనలో మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల యొక్క వసతుల గురించి గ్రామాల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలి

*మునగాల మే 20 ప్రభాతవార్త*



మునగాల మండల కేంద్రం నుండి కీతవారిగూడెం వరకు గల ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం జరిగి సంవత్సరం గడిచిన పూర్తి కాలేదని సిపిఎం మండల నాయకులు నందిగామ. సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మార్జిన్లో విద్యుత్ స్తంభాలు తొలగించకపోవడం తో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అలాగే గణపవరం బ్రిడ్జి సమీపంలో కొంతవరకు రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండటం వల్ల నిత్యం దుమ్ము ధూళితో, కంకర మీదుగా పగలు,రాత్రి సమయంలో ప్రయాణికులకు ఇబ్బందికరంగా వెళ్లాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. మండల కేంద్రంలో ఎండిఓ కార్యాలయం ముందు గల సీసీ రోడ్డు ఆర్ అండ్ బీ రోడ్డు కలిసే దగ్గర సిసి రోడ్డు ఒకే వైపు వాహనాలు పోవడంతో ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. మార్జిన్లో మట్టి పోయకుండా వచ్చి పోయే వాహనాలకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు . తక్షణమే రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేసి ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని ఆయన కోరారు.

## పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:*



మండలంలోని చెన్నకేశవ పురం గ్రామానికి చెందిన ఒర్సు భీమరాజుకు ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా 15 వేల రూపాయల టూల్ కిట్టు సిఎస్సి సెంటర్ నిర్వాహకుడు మేకల నాగరాజ మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ గతంలో భీమరాజు ఏడు రోజు ల తన వృత్తి కి సంబంధించిన ట్రెనింగ్ చేసి నాలుగు వేల రూపాయల స్టయిఫండ్ అదేవిధంగా లక్ష రూపాయల లోను కూడా పొందాడని తెలియజేస్తూ ఈ పథకం ద్వారా ప్రధానమంత్రి కుల,మత ,వర్గ , పార్టీతో సంబంధం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రుణం పొందే అవకాశం కల్పించినందున దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భీమరాజు సంతోషాన్ని వ్యక్తం చేశాడు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన శివరాత్రి వీరస్వామి, శివరాత్రి కోటేశ్వరావు, ఉపేందర్ ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన పాఠ్యపుస్తకాలు

*నడిగూడెం, మే 20, ప్రభాతవార్త,*

:వేసవి సెలవుల అనంతరం మరో 20 రోజుల్లో పాఠశాలలు పున ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వము విద్యార్థులకు ఉచితంగా అందజేసే పాఠ్యపుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరాయి. ఇప్పటికే 85!! పుస్తకాలు జిల్లా కేంద్రానికి వచ్చినట్లు దశలవారీగా పుస్తకాలను పంపుతున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల గోదాంలో పుస్తకాలను భద్రపరిచారు. జిల్లాకు 3,55,180 పుస్తకాలు అవసరం కాగా ఇప్పటివరకు 2,70,510 పుస్తకాలు జిల్లాకు వచ్చాయి. ఇంకా 84,670 పుస్తకాలు రావలసి ఉంది. జిల్లాలో 1022 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. వాటిల్లో 61,935 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. జిల్లా కేంద్రం నుంచి ఆయా మండలాలకు పాఠ్యపుస్తకాలను పంపనున్నారు. జూన్ 12న విద్యార్థులకు పుస్తకాలను అందజేయనున్నారు. నోటు పుస్తకాలను కూడా విద్యార్థులకు ఉచితంగా ఇవ్వనున్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

*నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:*



మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు మంగళవారం శిక్షణ నిర్వహించడం జరిగింది. మండల విద్యాధికారి బి ఉపేందర్ రావు మాట్లాడుతూ ఐదు రోజుల మండల స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు ఉపయోగించుకొని పాఠశాలలో ఒకటి నుండి ఐదు తరగతుల విద్యార్థులకు తెలుగు భాష అనర్గళంగా మాట్లాడే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని సూచించారు. అన్ని సబ్జెక్టులలో బోధనను సులభరీతిలో ఏ విధంగా చేయాలో తెలుసుకోవాలన్నారు .ఈ కార్యక్రమానికి ఆర్పీలుగా పి శ్రీనివాస్ వి కోటయ్య వెంకటేశ్వర్లు నర్సయ్య చంద్రారెడ్డి వెంకన్న శ్రీధర్ సురేష్ వ్యవహరించారు .ఉపాధ్యాయులు ముదిగొండ శ్రీనివాస్, ఎం పుల్లయ్య, బుర్రి శ్రీనివాస్ ,వీరస్వామి, నాగేశ్వరరావు, మల్లయ్య, ఓంకార్, సరూప కరుణ ప్రవీణ సనత్ కుమార్ సూరమ్మ పద్మావతి సీఆర్పీలు నందిగామ రామారావు గోవర్ధన్ పాల్గొన్నారు.




## ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:*

202526 విద్యా సంవత్సరానికి గాను సూర్యాపేట జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు, బాలికల పాఠశాలలు, కాలేజీల్లో తాత్కాలిక ప్రాతిపదికపై ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా పనిచేసేందుకు గాను దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయ అధికారిణి సిహెచ్. పద్మ తెలిపారు. అర్హత కలిగి అనుభవజ్ఞులైన, ఆంగ్లంలో ప్రావీణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఈనెల 23వ తారీకు లోపు దరఖాస్తులను సూర్యాపేట జిల్లా కేంద్రంలోని(ఇమాంపేట) సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు. బాలికల పాఠశాలల్లో బోధించడానికి మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు వివరాలకు 9704550271, 8008995137 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలని డి సి ఓ పద్మ తెలిపారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి



*నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:*

ప్రతి రైతు వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని తెలంగాణా వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమీషన్ ఛైర్మన్ ఎం కోదండ రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయం లో సూర్యాపేట జిల్లా నడిగూడెం కు చెందిన వ్యవసాయ సామాజిక కార్యకర్త డాక్టర్ మెలుగూరి గోపయ్య (గోపి ) వచ్చే ఖరీఫ్ సీజన్ నుండి చేపట్టనున్న ప్రకృతి వ్యవసాయం కర పత్రాలు, వాల్ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రస్తుత రోజులలో నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం అని పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం అన్నారు. ప్రస్తుత నెలలో ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలన్నారు. అనంతరం గత రెండున్నర ఏళ్లగా స్వచ్ఛందంగా చేస్తున్న ప్రకృతి వ్యవసాయం పై రైతు చైతన్య యాత్ర చేస్తున్న గోపయ్య ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ కమీషన్ కార్యాలయం సిబ్బంది, వరంగల్, ఖమ్మం, సూర్యాపేట జిల్లాలకు చెందిన రైతులు ఎండి. షేక్ హుస్సేన్, పలువురు ఉద్యానవన శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వరి కొయ్యలకు నిప్పు తప్పిన ప్రమాదం



*నడిగూడెం, మే 20, ప్రభాతవార్త:*

మండలంలోని రామాపురంలో, ఒబ్బే యాలాద్రి పొలం పై భాగాన, గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో, ఈదురు గాలులకు రామాపురం హరిజన కాలనీ వైపు మంటలు దూసుకురావడంతో ముందస్తుగా కోదాడ అగ్నిమాపక సిబ్బందికి తెలియచేయడంతో హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది వచ్చారు. ఈలోపే గ్రామ పంచాయతీ సిబ్బంది అప్రమత్తమై పంచాయతీకి చెందిన నీటి ట్యాంకర్ ద్వారా చుట్టూ మంటలను ఆర్పి వేశారు. దీనితో పెద్ద ప్రమాదం తప్పిందని , అదేరాత్రి సమయమైతే కాలనీ , దగ్గర్లో ఉన్న గడ్డివాములు, పూరిళ్ళు,అగ్నికి ఆహుతి అయ్యేవని , అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బందికి, రామాపురం గ్రామపంచాయతీ సిబ్బందికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం అమ్మిన 48 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు

*వలిగొండ మే 20 ప్రభాతవార్త*

: ధాన్యం అమ్మిన 48 గంటల లోపు రైతు ఖాతాలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 2.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ఇప్పటివరకు రైతు ఖాతాలో 500 కోట్లు జమ అయ్యాయని, రైతులు ఆందోళన చెందవద్దు చివరికి గింజ వరకు కొంటామని తెలిపారు. మంగళవారం కలెక్టర్ హనుమంతరావు చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి తో కలిసి వలిగొండ మండలం లో పర్యటించారు. ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెల్వర్తి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , పిఎసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా లేకపోవడంతో అధికారులను సిబ్బందిని అదనంగా నియమించారు. అంతేకాకుండా హమాలీల కొరత లేకుండా సంఖ్య పెంచుతూ లారీలు ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేశారు. 24 గంటలు అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అకాల వర్షాలు ఉన్నాయన్న సూచనలతో జిల్లాలోని 35 ధాన్యం కొనుగోలు కేంద్రాలలో



కొనుగోళ్లలను వేగవంతం చేశామని రైతులు అధర్యపడవద్దని అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు అధైర్య పడవద్దని, ఆరుగాలం కష్టించి పండించిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని, చివరి ధాన్యం గింజ కొనుగోలు వరకు నిర్విరామంగా కృషి చేస్తామని రైతులకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట ఎంఈఓ అంజలీదేవి, ఏ ఈ ఓ శృతి తదితరులు ఉన్నారు.

# హామీల అమలుపై లేని శ్రద్ధ అందాల తారల పోటీల పైన ఎందుకు శ్రద్ధ

*మోత్కూర్ మే 20 ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై లేని శ్రద్ధ, రాష్ట్ర ప్రభుత్వానికి అందాల పోటీలపై ఎందుకో ప్రజలకు సమాధానం చెప్పాలని, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మంగళవారం మోత్కూర్ లో జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.... ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల పేరుతో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైనదని విమర్శించ్చారు. రేషన్ కార్డులు, పాత పెంక్షంన్ల పెంపు, కొత్త పెంక్షన్ అమలు, ఇందిరమ్మ ఇండ్లు, 500 లకే గ్యాస్, లాంటి సంక్షేమ పథకాల అమలు కోసం ప్రజలు ఎదిరిచుస్తున్నారని కాని, ప్రభుత్వం పెంక్షంన్ల పెంపు, కొత్త పెంక్షన్ల మంజూరు, రేషన్ కార్డుల ఊసే ఎత్తడం లేదని, ఇండ్లు లేని నిరుపేదలదరికి



ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఊరికి కొన్ని మాత్రమే ప్రకటించిందని, మహాలక్ష్మి ్మ పథకం ద్వారా 500 గ్యాస్ అమలు చాలా మందికి అందడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పిట్టల చంద్రయ్య, వెండి యాదగిరి, సైదులు, విజయందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ నూతన తాసిల్దారుగా దశరథ

*వలిగొండ మే 20 ప్రభాతవార్త*



: తాసిల్దార్ల బదిలీలో భాగంగా వలిగొండ నూతన తహసీల్దారుగా డి దశరథ మంగళవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి ఉదాన్ పోచంపల్లికి బదిలీపై వెళ్లారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు

*ఆత్మకూరు(ఎం) మే 20 ప్రభాత వార్త*



: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో బోధించే ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి కే.మహాదేవ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్షణ తరగతులను ప్రారంభించి మండల విద్యాధికారి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు మంగళవారం నుంచి ప్రారంభమై ఈ నెల 24వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు. ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ తరగతులు ఉంటాయని పేర్కొన్నారు. శిక్షణలో ఉపాధ్యాయుల అభ్యాసన ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్స్ సి.హెచ్.చిత్తరంజన్, జి.శ్రీను, ఏ.ఎల్లయ్య, పి.రామక్రిష్ణ డి.సంతోష, పి.రవీందర్ రెడ్డి, యన్.స్వామి, కే.వేణు, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూర్ తహసిల్దారుగా జ్యోతి

*మోత్కూర్ మే 20 ప్రభాతవార్త*



మోత్కూర్ తహసిల్దారుగా పి జ్యోతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్చార్జ్ తహసిల్దారుగా పనిచేసిన డిప్యూటీ తాసిల్దార్ ఉపేందర్ మంగళవారం నూతన తాసిల్దార్ జ్యోతి కి బాధ్యతలు అప్పగి ంచారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బ్లాస్టింగ్ సామాగ్రి పట్టివేత

*వలిగొండ మే 20 ప్రభాతవార్త:*

మండలంలోని వేములకొండ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ చేస్తున్న విశ్వాసనీయ సమాచారం మేర మంగళవారం స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తన సిబ్బందితో ముకుమ్మడిగా దాడి చేసి బ్లాస్టింగ్ సామాగ్రిని బ్లాస్టింగ్ చేస్తున్న వ్యక్తిని అదుపులోనికి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారీ అయినట్లు తెలిపారు. కోలగోని యాదయ్య వ్యవసాయ భూమిలో బండరాలను తొలగించడానికి ఎలాంటి అనుమతులు లేకుండా ప్రయత్నిస్తుండగా బ్లాస్టింగ్ వర్కర్ బొంత బొబ్బిలిని, భూ యజమాని యాదయ్యను అదుపులోనికి తీసుకొని ఇరువురి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ కు ప్రయత్నిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు.

## దరఖాస్తుల ఆన్లైన్ నమోదును త్వరగా పూర్తి చేయాలి

*ఆత్మకూరు(ఎం) మే 20 ప్రభాతవార్త:*

రాజు యువ వికాస్ పథకం కోసం నిరుద్యోగ యువతీ యువకులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా ఆన్లైన్లో నమోదు చేయడం పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి రాజారాం అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలంలో చేపట్టిన నమోదు ప్రక్రియను పరిశీలించారు. రాజు యువ వికాస్ పథకం కోసం మండలంలో ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా 1543 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో రాములు నాయక్, కంప్యూటర్ ఆపరేటర్ నరేష్, పంచాయతీ కార్యదర్శులు శేఖర్, విగ్నేష్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## భువనగిరి వార్త



## గోవధ చట్టాన్ని కఠినంగా అమలుపరచాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు,

*భువనగిరి రూరల్ మే 20 ప్రభాతవార్త*



:యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా తరచు గోవులను అక్రమ రవాణా చేసే నిందితులను కఠినంగా శిక్షి ంచాలని బజరంగ్ దళ్ సభ్యులు అన్నారు. మంగళవారం బజరంగ్దళ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డిజిపి అక్షాంన్ష్ యాదవ్ లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ అమలు జరపకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులు దైవంగా కొలిచే ఆవును వధకు తరలించడం బాధాకరమని, గోవు తో వ్యాపారం చేసే వారిని కఠినంగా చట్టాలను అమలుపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బజరంగ్దళ్ పట్టణ కన్వీనర్ నెమిలి నవీన్, బింగి భరత్ కుమార్, శ్రవణ్ ,గోపి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ

*బీబీనగర్, మే 20 ప్రభాతవార్త:*



మండలంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు నిర్వహించే నిర్వహించే శిక్షణ శిబిరాన్ని మండలంలోని జమీలా పేట ఉన్నత పాఠశాలలో మంగళవారం వయోజన విద్యా డైరెక్టర్ ఉషారాణి డిప్యూటీ డైరెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి కే. సత్యనారాయణ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఈ శిక్షణ శిబిరంలో 134 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందుతున్నారని కోర్స్ డైరెక్టర్ ఎంఈఓ గార్లపాటి సురేష్ రెడ్డి తెలిపారు

## 11 మంది తహశీల్దార్ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ

*భువనగిరి, మే 20 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లాలో 11 మంది తహసిల్దార్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ జారీ చేశారు .గత కొన్ని నెలలుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో తాసిల్దార్ల పోస్టులు ఖాళీలు ఏర్పడడంతో భూ సమస్యలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి .ఇటువంటి తరుణంలో ఇటీవల ఎన్నికల కోడ్ లో భాగంగా జరిగిన బదిలీల్లో ఇతర జిల్లాలకు వెళ్లిన తాసిల్దారులు తిరిగి యాదాద్రి భువనగిరి జిల్లాలో రిపోర్ట్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ 11మంది తాసిల్దార్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బీబీనగర్ తాసిల్దారుగా పి శ్యాంసుందర్ రెడ్డి ,భువనగిరి తాసిల్దారుగా పి అంజిరెడ్డి, వలిగొండ తాసిల్దార్ డి .దశరథ, పోచంపల్లి తాసిల్దారుగా పి. శ్రీనివాస్ రెడ్డి ,యాదగిరిగుట్ట తాసిల్దార్ గా డి. గణేష్, ఆలేరు తాసిల్దార్ గా వి .ఆంజనేయులు, గుండాల తాసిల్దారుగా ఎస్.హరికృష్ణ ,కలెక్టరేట్ విభాగానికి ఎన్ .జల కుమారి, బి బ్రహ్మయ్యలను ,పి.జ్యోతి ని మోత్కూరు తాసిల్దార్ గా, చౌటుప్పల్ తహసిల్దారుగా బి.వీరబాయిలను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇతరులు జారీ చేశారు. బదిలీ అయిన తాసిల్దార్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

# నరేంద్ర మోడీ మెడలు వంచేంతవరకు ఉద్యమాలు ఆగవు



*మునుగోడు మే 20 ప్రభాత వార్త*

మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం రైతులు, కార్మికులు, సాధారణ ప్రజలపై తీవ్రంగా దాడి చేస్తోందని నరేంద్ర మోడీ మెడలో వంచేంతవరకు ఉద్యమాలు ఆగవని రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్షీ ్మనారాయణలు తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వాన్ని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీల లాభాల కోసం ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తోందని, ఇది ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు.బ్రిటిష్ కాలం నుంచి పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాల్లో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గాను మార్చడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ లేబర్ కోడ్స్ అమలవుతోంటే కార్మికులు సమ్మె చేయాలన్న హక్కు, సంఘం ఏర్పాటు చేసుకోవాలన్న హక్కు, జీతభత్యాల కోసం పోరాటం చేయాలన్న హక్కులను కోల్పోతారని హెచ్చరించారు. పనిగంటలు మరింత పెరిగి, కార్మికులు బానిసలుగా మారే ప్రమాదముందన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఆశా, వీఆవోఏ, మధ్యాహ్న భోజన, అంగన్వాడి వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని వారు కోరారు.జులై 9న జరగనున్న దేశవ్యాప్తంగా సమ్మె మోడీ ప్రభుత్వానికి గుణపాఠంగా మారుతుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్మిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాంపల్లిలో ఎస్సీ బాలికల హాస్టల్ పునరుద్ధరించాలని వినతి

*నాంపల్లి,20మే,ప్రభాతవార్త:*

మండల కేంద్ర పట్టణమైన నాంపల్లిలోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్‌ను 2025-26విద్యాసంవత్సరంలో పునప్రారంభించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి జాతీయ అంబేద్కర్ యువకేంద్రం అధ్యక్షులు గాలెంక గురుపాదం వినతిపత్రం అందజేశారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌డే సందర్భంగా వినతి పత్రం ఇచ్చి,బాలికల హాస్టల్‌ను పునప్రారంభిస్తే 150మంది విద్యార్థినిలకు వసతి సౌకర్యం ఏర్పడి,వారు బాగా చదువుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్‌కు ఆయన వివరించినట్లు తెలిపారు.నాలుగు దశాబ్దాలకు పైగా వసతి గృహంలో ఉన్నత చదువులు చదివి విద్యార్థులు స్థిరపడ్డారని,కాగా హాస్టల్‌కు వెల్ఫేర్ అధికారులు లేకపోవడంతో,ఒక్క వెల్ఫేర్ అధికారికి అదనపు బాధ్యతలు పెరిగి,వసతి గృహాలలోని



పిల్లలను ఇండ్లకు పంపించి, అనంతరం పిల్లలు లేరనే కారణం చూపి వసతి గృహాలను తాత్కాలికంగా మూసివేశారని అన్నారు.దీంతో స్థానికంగా వసతి గృహంలోకపోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని ఆవేధన చెందారు.నాంపల్లి బాలికల వసతి గృహాన్ని వెంటనే పునరుద్ధరించాలని ఆయన కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.వసతి గృహానికి సొంత భవనంఉందని, చిన్నచిన్న మరమ్మత్తు చేసి,హాస్టల్‌ను ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ విషయంపై మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని చరవాణి ద్వారా విజ్ఞప్తి చేసినట్లు,ఆయన సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.గతంలో కూడా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించడం జరిగిందని,కలెక్టర్ ఆదేశాలమేరకు చండూరు ఆర్డీవో శ్రీదేవి,నాంపల్లి తహసీల్దార్ హాస్టల్‌ను సందర్శించి నివేదిక ఇవ్వాలని కోరినట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు నాంపల్లి తహసీల్దార్ వసతి గృహాన్ని సందర్శించి ,నివేదిక పంపారని గురుపాదం గుర్తు చేశారు. వినతిపత్రం ఇచ్చిన సందర్భంలో ఆయనతోపాటు అంబేద్కర్ యువకేంద్రం జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు,టియుడబ్ల్యూజె 143 మర్రిగూడ మండల శాఖ ప్రధాన కార్యదర్శి యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# చెరువు నీరు వృధా అవుతుందని రైతుల వ్యధ

**-తూము గేట్లు తీసి,నిటిని కిందకు వదులుతున్నవైనం-అడుగంటుతున్న చెరువునీరు,తగ్గనున్న భూగర్భజలాలు**

**-ఆంధోళనలో అన్నదాతలు,అడ్రస్‌లేని అధికారులు-నీటిని వృధా చేస్తున్న చెరువు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలంటున్న రైతులు**

*చింతపల్లి,20మే,ప్రభాతవార్త:*

నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని చిన్నచెరువు తూము గేట్లులేపి కొందరు నీటిని వృధాగా కిందకు వదిలేస్తున్నారని అన్నదాతలు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.చెరువు కాంట్రాక్టర్ చెరువు తూము గేట్లనులేపి ఇష్టారాజ్యంగా నీటిని వృధాన చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.చెరువులపై ఐబి,రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో నీరు



వృధాగా భూమిపాలవుతుంది.దీంతో చెరువు ఖాళీ అవడంతో భూగర్భజలాలు అడుగంటి రాబోయే రోజుల్లో సాగుకు ఇబ్బందులు పడాల్సి ఉంటుందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఇంత జరుగుతున్నా నీటి వృధా విషయం తమ దృష్టికి వచ్చిందని చెబుతున్న అధికారులు చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని ఆరోపిస్తున్నారు.చెరువులో నీరు ఉంటేనే మనుషులకు,పశుపక్ష్యాదుల గొంతు తడుస్తుందని, భూగర్భ జలాలు పెరుగుతాయని,అలాంటి చెరువుల పరిస్థితి దయనీయంగా మారి,తాగు,సాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు.చెరువులోని నీరంతా తూముద్వారా బయటకు తరలిపోతున్నట్లు రైతులు రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులకు మంగళవారం సమాచారం అందించడంతో మేలుకున్న అధికారులు చెరువు వద్దకు వెళ్లి తూము గేట్లను మూసివేశారు.ఎవరైనా మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువుకింద ఆయకట్టు ఉండటంతో వానాకాలం,యాసంగి పంటలు పండిస్తున్నారని,దీంతోపాటు బావులు, బోర్లలో భూగర్భజలాలు పెరగడానికి చెరువునీరు దోహదపడుతుందని,సకాలంలో వర్షాలు రాకపోతే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.నీటిని వృధాగా వదిలేసినవారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.చింతపల్లి మండల కేంద్రానికి చెందిన చెరువు కాంట్రాక్టర్ గత 15రోజులనుండి చెరువులోని నీటిని తూము గేట్లద్వారా వృధాగా వదులుతున్నారని చుట్టుప



క్కల పొలాల రైతులు ఆరోపిస్తున్నారు.చెరువులో చేపలు దండిగా ఉండటంతో చెరువునీటిని తొలగిస్తేతప్ప చెరువులోకి వేటకు వెళ్లే పరిస్థితి లేదు.దీన్నే అదునుగా భావించి చెరువు కాంట్రాక్టర్ రాత్రి సమయంలో తూము గేట్లను తీస్తున్నట్లు చుట్టుపక్కల రైతులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.అధికారులకు పలుమార్లు రైతులుచరవాణిద్వారా సమాచారం అందిస్తున్నా, తమ సొంత పలుకుబడితో అధికారులను పక్కతోవ పట్టిస్తున్నాడని పలువురు పేర్కొన్నారు. చెరువులో నీరు తొలగించడంద్వారా చుట్టుపక్కల బోర్లు,బావుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి, చెరువు కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.




## మొక్కల పెంపకంలో అలసత్వం ప్రదర్శించవద్దు

**..జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి**



*మునుగోడు మే 20 ప్రభాత వార్త*

మొక్కల పెంపకంలో అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి అధికారులకు స్పష్టం చేశారు. 2025 26 వన మహోత్సవ కార్యక్రమాల నేపథ్యంలో గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జమస్తానపల్లి నర్సరీలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ప్రత్యేక అధికారిగా హాజరై మొక్కల పెంపకంపై, నర్సరీ నిర్వహణ విధానాలపై సవివరంగా మార్గనిర్దేశనం చేశారు. నర్సరీలలో ఇవ్వబడ్డ టార్గెట్ మేరకు మొక్కలు 100!! సర్వైవల్ సాధించేలా చూడాలని ఆయన సూచించారు. అనంతరం పెన్షన్లు, స్వచ్ఛభారత్ మిషన్, ఉపాధి హామీ పనులపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, ఎంపీఓ స్వరూప రాణి, ఇంచార్జి ఏపీఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిత్రలకు డాటా ఎంట్రీ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలి

*మర్రిగూడ,20మే,ప్రభాతవార్త:*

ఆరోగ్య మిత్రలకు డాటా ఎంట్రీ ఆఫీసర్ క్యాడర్ కల్పించాలని ఆరోగ్యశ్రీ ఎంప్లాయిస్ యూనియర్ రాష్ట్ర అధ్యక్షులు గిరి యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.గతంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇచ్చిన హామీని తక్షణం అమలు చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.సమస్యను పరిష్కరించేందుకుగాను రాష్ట్ర ఆరోగ్య మిత్రులందరూ మంగళవారం నల్లబ్యాడ్జిలతో ఆయా ఆసుపత్రులముందు నిరసన తెలిపారు.తమ సమస్య పరిష్కరించకుంటే తిరిగి విధులను బహిష్కరించి,నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని ఆలోచనలో ఉన్నట్లు ఆయన మంగళవారం ప్రకటనలో వెల్లడించారు.

## న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన రైతులు

*మర్రిగూడ,20మే,ప్రభాతవార్త:*

గత 25 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన భూమిపై తప్పుడు రికార్డులు సృష్టించి, ధౌర్జన్యంగా ఆక్రమణకు పాల్పడుతున్నవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేకూర్చాలని ఎరుగండ్లపెల్లి గ్రామానికి చెందిన రైతులు గొడ్డేటి పెద్ది రాములు,గొడ్డేటి శ్రీనివాసు మంగళవారం జిల్లా కలెక్టర్‌కు,చండూరు ఆర్డీవోకు,మర్రిగూడ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.గ్రామంలోని సర్వే నెంబర్ 563లో గల ఒక ఎకరం 36 గుంటల భూమిని గత 25 సంవత్సరాలపైబడి కొనుగోలు చేసి కబ్జాలోనే ఉంటూ పంటలు పండించుకుంటున్నాం, అయితే సంబందిత అధికారుల చేత గుట్టు చప్పుడుకాకుండా తప్పుడు రికార్డుల సృష్టించి రాతికడీలు పాతించి,ఆక్రమణకు గురిచేసిన సదరు లోగాఅమ్మిన వ్యక్తులపై తక్షణం విచారణ జరిపించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## 2వ వార్డు ప్రజల సమస్యలు పరిష్కరించాలి

*గట్టుప్పల్,20మే,ప్రభాతవార్త:*

గట్టుప్పల మండల గ్రామ పంచాయతీ 2వ వార్డులో నిస్వార్థంగా పని చేసే నాయకులు లేకపోవడంతో ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని,వర్షాలు పడినప్పుడు మోరీలలోని నీరు ఇండ్లలోకి ప్రవేశించి నివాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గంజి గణేష్‌నేత ఒక ప్రకటనలో తెలిపారు.మాన్‌హోల్స్‌కు మూతలు లేవని,ఎవరూ పట్టించుకోవడంలేదని ఆయన వ్యాఖ్యానించారు.గతంలో ఉన్న మోరీలు సమర్థవంతంగా పని చేసువిదంగా ఉండేవని,ఇటీవల కాంట్రాక్టుద్వారా వేసి మోరీలు పూర్తిగా నిరుపయోగంగా మారినట్లు తెలిపారు.ప్రజల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకోకుండా కేవలం లాభదండకకోణంలో నిర్వహించిన ఈ పనులు వృధాగా మారాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు.




# ఘనంగా మారోజు వీరన్న 29వ వర్ధంతి

*నకిరేకల్ ప్రభాతవార్త మే 20*

వర్గకుల పోరాట సిద్ధాంతకర్త ఇండియా విప్లవోద్యమ రథసారధి అమరుడు కామ్రేడ్ మారోజు వీరన్న 29వ వర్ధంతిని వర్గకుల పోరులో అసువులు బాసిన 145 మంది కామ్రేడ్స్ అమరుల వర్ధంతి సభలను మే 16 నుండి మే 31 వరకు జరపాలని బహుజన కమ్యూనిస్టు పార్టీ పిలుపులో భాగంగా ఈరోజు నకిరేకల్ మెయిన్ సెంటర్లో కామ్రేడ్ మారోజు వీరన్నకు నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఎఫ్ టి యు గాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ 1997 ఆగస్టు 11న తెలంగాణ మహాసభ ద్వారా ప్రత్యేక తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించాలని తెలంగాణలో దళిత బహుజనుల రాజ్యాధికార దిశగా ఉద్యమించాలని ఆనాడే కామ్రేడ్ మారోజు వీరన్న




పిలుపునివ్వడం జరిగింది తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించాలని కుల జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం మేము ఎంత మందిమో మాకంత వాటాకై ఉద్యమించండి చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్స్ ఉండాలని వీరన్న ఆనాడు తీసుకువచ్చినటువంటి సామాజిక న్యాయ కుల అస్తిత్వ ఉద్యమాలు ప్రజా ఉద్యమాలు ప్రజలు ప్రజాస్వామిక వాదులు విద్యార్థి మేధావులు అనేక రాజకీయ పార్టీలు దేశవ్యాప్తంగా కుల జన గణన చేపట్టాలని ఆ లెక్కలు బయటపెట్టాలని బీసీలకు విద్యా ఉద్యోగ ఆర్థిక వైద్య ప్రైవేట్ రంగ సంస్థలలో అణగారిన కులాల వాటా కోసం ఉద్యమించాలని చట్టసభలలో చట్టసభలలో 50!! మహిళలకు రిజర్వేషన్లు కేటాయించాలని ఈ రిజర్వేషన్స్ కుల జనాభా దామాషా ప్రకారం ఉండాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం బహుజన కమ్యూనిస్టు పార్టీ నల్లగొండ జిల్లా నాయకులు బొల్లి కొండ లింగయ్య యాదవ్ గారి అధ్యక్షతన జరిగింది కార్యక్రమంలో బహుజన మహాసభ నల్లగొండ జిల్లా కన్వీనర్ చెట్టు పల్లి కాశీర్నా మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు అక్కెనపల్లి వీరస్వామి ఓబీసీ జాతీయ అధ్యక్షులు కాడింగుల యాదగిరి ఏఐకేఎంఎస్ నాయకులు పుట్టసత్యం డి.ఎస్.పి నాయకులు యతాకుల వెంకన్న జిల్లా గిరి ప్రసాద్ గుత్తా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు కేంద్రం కుట్ర : చిరుమర్తి

*కట్టంగూర్, మే 20, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ నల్లగొండ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు అన్నారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక విధానాలకు వ్యతిరేకంగా మంగళవారం కట్టంగూర్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను ఏర్పాటు



చేసి కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. జులై 9న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కాగా నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కట్టంగూరు మాజీ జెడ్పీటీసీ తరాల బలరాములు నిరసన కార్యక్రమంలో పాల్గొని సీఐటీయూ నాయకులకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ పొడిచేటి సులోచన, పొడిచేటి లింగయ్య, కత్తుల శంకర్, పల్స యాదయ్య, తవిటి వెంకటమ్మ, చౌగోని ధనలక్ష్మి ౹, భూపతి రేణుక, చెరుకు జానకి, నాగయ్య, పోగుల సాయికుమార్, పలస సందీప్, రెడ్డిపల్లి నాగరాజు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి



*చిట్యాల, మే 20, ప్రభాతవార్తే*

ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకొని, 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటీయూ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను నిరశిస్తూ నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 20న జరుప తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ను ఇండియా, పాకిస్తాన్ ల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న సందర్భంగా సమ్మె వాయిదా వేసినట్లు చెప్పారు. బడా పెట్టుబడిదారులకు, కార్పొరేట్ లో ప్రయోజనాల కోసమే 4 లేబర్ కోడ్ లను అమలు చేయాలని యోచనలు విరమించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ అవిశెట్టి శంకరయ్య, అరూరి శ్రీను, జడల నర్సింహ, బాకీ అండాలు, రుద్రవరం నర్సింహ, దుర్గేష్, పాల వరమ్మ, ఏళ్ల మారయ్య, తిరుపతి, కల్లూరి నారాయణ రెడ్డి, నాగయ్య, శ్రీనివాసరెడ్డి, బొడ్డు బాబురావు, ఐతరాజు యాదయ్య, కల్లూరి కుమారస్వామి, జిట్ట స్వామి, మల్లారెడ్డి పాల్గొన్నారు.

## పునీతరాయప్పచర్చినూతన విచారణ గురువుగా శాంతిరెడ్డి

*ప్రభాతవార్త కేతేపల్లి మే 20*

రాయపురం గ్రామనూత, విచారణగురువుగాయం, శాంతిరెడ్డిని



రాయపురం గ్రామ ప్రజలు, పూలమాలతో శాలువాతో, ఘనంగా సత్కరించారు, గ్రామ ప్రజలం దరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేస ఆశీర్వదించారు, రాయ పురం గ్రామానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు, బాధ్యతలు అప్పజెప్పిన విచారణ గురువుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, రాయపురం నుండి కేతేపల్లికి బదిలీ అవుతున్న విచారణ గురువు తిప్పా బత్తిని బాలశౌరికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు, రాయపురం గుడి పెద్దమనుషులు బందాబాలస్వామి, బొజ్జచిన్న వెంకులు, పసల ప్రేమ్ కుమార్, మాదాను సబేస్టన్ కాలారాజా, మట్టి ప్రసాద్, పుణ్యమూర్తి లూర్దు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరం ప్రారంభం

*ప్రభాతవార్త కేతేపల్లి మే 20*



మండలం లోని ప్రాథమిక ఉపాధ్యాయుల ఉపాధ్యాయులందరికీ జడ్పీహెచ్ఎస్ ఐదు రోజుల శిక్షణ కేంద్రం స్థానిక మండల విద్యాధికారి ఆకవరపు రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. అందరూ ఉపాధ్యాయులు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు ఈ శిక్షణ ఉపయోగపడేలా కృషి చేయాలని కోరారు, విద్యార్థులకు సరళమైన బోధనా పద్ధతులు ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా ఈ శిక్షణ ఉపయోగపడుతుందని విద్యార్థులు చదవడం రాయడం అర్థం చేసుకోవడం లాంటి అంశాల ద్వారా విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయుల శిక్షణ ద్వార, ఉపయోగపడుతుందని, కాలానుగుణంగా మారిన బోధనా పద్ధతులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు నేర్చుకోవడం వాటి బోధన చేయడం ఎంతో అవసరం అని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలుగా వెంకటరెడ్డి, జయసాగర్, సృజన, లోకేష్, పరుశరాం, సత్యనారాయణ రెడ్డి, సబిత, అశోక్, ప్రధానోపాధ్యాయులు సునీత, హెరోనిక, శ్రీనివాస్, కొండ శంకర్, ఆంజనేయులు ప్రధానోపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు, సీఆర్పీలు మహేందర్ మల్లయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

*కట్టంగూర్, మే 20, ప్రభాతవా ర్త*

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఐదు




రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి అంబటి అంజయ్య పేర్కొన్నారు. మండలంలోని ప్రాథమిక ఉపాధ్యాయుల ఉపాధ్యాయులం దరికీ ఐదు రోజుల శిక్షణ కేంద్రం ఎంఈఓ ప్రారంభించి మాట్లాడారు. ఐదు రోజుల శిక్షణ శిబిరానికి అందరూ ఉపాధ్యాయులు హాజరై శిక్షణను సద్వినియోగం చేసుకొని విద్యార్థులకు ఈ శిక్షణ ఉపయోగపడేలా కృషి చేయాలని కోరారు, విద్యార్థులకు సరళమైన బోధనా పద్ధతులు ద్వారా విద్యార్థులు సులభంగా అర్థం చేసుకునేలా ఈ శిక్షణ ఉపయోగ పడుతుందని విద్యార్థులు చదవడం రాయడం అర్థం చేసుకోవడం లాంటి అంశాల ద్వారా విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయుల శిక్షణ ద్వార, ఉపయోగపడుతుందని, కాలానుగుణంగా మారిన బోధనా పద్ధతులను ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు నేర్చుకోవడం వాటి బోధన చేయడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ గా సట్టు గోపి, శ్యామల రవికుమార్, పుట్ట రాములు, ఎస్.నర్సిరెడ్డి, సిహెచ్ నరేష్, బి. శ్రీనివాస్, సమ్మెట తిరుమలేష్, జి.సంధ్యారాణి పాల్గొన్నారు.

## ఐటిపాములలో మంత్రి కోమటిరెడ్డికి ఘనస్వాగతం

*కట్టంగూర్, మే 20, ప్రభాతవార్త*



మండలంలోని అయిటిపాములలో కోమటిరెడ్డి ప్రతి ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన స్వచ్ఛశక్తి ,సోలార్ ఆఫ్ గ్రిడొ కో ఆపరేటర్ యు యూనిట్ ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తదితరులకు కట్టంగూర్ మండల తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. వీరితోపాటు ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి తదితరులకు తహశీల్దార్ గుగులోతు ప్రసాద్ పూలబొకేలతో ఘనంగా స్వాగతం పలికారు.

## ఈ పాస్ యంత్రాల పంపిణీ

*చందుపట్ల .ప్రభాత వార్త .మే 20*

చందుపట్ల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ కంపెనీ సౌజన్యంతో నకిరేకల్, కేతేపల్లి మండల రిటైల్ ఎరువుల డీలర్లకు నూతన అధునాతనమైన ఈ పాస్ యంత్రాల ఇన్ ఛార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ జానిమియా పంపిణీచేశారు. పాల్గొని 2015 లో అందించిన యంత్రాల కంటే అధునాతనమైన ఈ పాస్ యంత్రాలను రైతు సేవలో ఉపయోగించాలని, తద్వారా డీలర్లు



ఎప్పటికప్పుడు రైతుల ఆధార్‌తో ఈ పాస్ యంత్రం లో రైతులకు విక్రయించిన ఎరువులను నమోదు చేయాలని కోరినారు. దీనివల్ల కేంద్రం నిర్వహించే నీలీళీ(న్బ్బ్బ్ లీబ్బ్ ఞ్బ్బ్)పోర్టల్ లో ఎరువుల నిల్వల పారదర్శకత వల్ల రాష్ట్రానికి రావలసిన ఎరువులు సకాలంలో వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం, కోరమాండల్ కంపెనీ ప్రతినిధులు బి.సతీష్, ఏం.నర్సిరెడ్డి, త్ని నాగరాజు, లీబ్బ్, ఆత్మ తీగిలీ విక్రమ్ సందీప్ మరియు డీలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

*చిట్యాల రూరల్, మే 20, ప్రభాతవార్త*



:సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలను చిట్యాల ఉరుమడ్ల గ్రామంలో మంగళవారం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు ఉయ్యాల నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాకీ శిక్షణ శిబిరంలోని క్రీడాకారులకు ఆయఅల్పహారం, స్నాక్స్, మిఠాయిలు పంపిణీ చేశారు. క్రీడాకారులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ కోచ్ గంగాపురం రాము, బత్తుల వంశీ, దండంపల్లి భరత్, ఉయ్యాల మల్లేష్, ఆనగంటి నరేష్, సోయల్ పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త

# సమభావన సంఘాల ప్రతి మహిళను లక్షాధికారిణి చేయడమే ప్రధాన ఆశయం

**- ఏపిఎం రాంశెట్టి శ్రీనివాస్**

*మేళ్లచెరువు మే 20 ప్రభాతవార్త*



స్థానిక మండల మహిళ సమాఖ్య భవనంలో మంగళవారం జరిగిన సమావేశంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాంశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మండలంలోని అని న్న గ్రామాలలో 679 సమభావన మహిళ సంఘాలు, 6,800 మంది మహిళ సభ్యులతో సంఘాలు ఉన్నాయని సమభావన సంఘాలలో ఉన్న ప్రతి మహిళను లక్షాధికారిణిగా చేయడమే ప్రధాన ఆశయంగా పని చేస్తున్నామని అన్నారు. 381 సమభావన మహిళ సంఘాలకు బ్యాంకుల ద్వారా రూ.33 కోట్ల 85 లక్షలు రుణాలు ఇచ్చామని, రికవరీ 98శాతం ఉందని, రికవరీలో జిల్లాలో 2వ స్థానంలో ఉన్నామని అన్నారు. 82 సమభావన మహిళ సంఘాలకు శ్రీనిది ద్వారా రూ.3 కో ట్ల 83 లక్షలు రుణాలు ఇచ్చామని రికవరీ 93 శాతం ఉందని, రికవరీలో జిల్లాలో 3వ స్థానంలో ఉన్నామని అన్నారు. రికవరీలో జిల్లాలో ప్రధమస్థానం సాధించాలని కోరారు. 143 మంది మహిళలకు జీవనోపాధి వృత్తి వ్యాపారములు, ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునేందుకు రూ.1 కోటి 48 లక్షలు వ్యక్తిగత రుణాలుబ్యాంక్‌ల ద్వారా, శ్రీనిధి ద్వారా ఇచ్చామన్నారు. ప్రధానమంత్రి ఫార్మజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ పథకం ద్వారా 10 మంది మహిళలకు కారం మిల్లులు, పిండి మిల్లులు, వివిధ వృత్తుల ద్వారా ఆదాయం పెంచుకునేందుకు 30శాతం సబ్సిడిపై రూ.12 లక్షల 30 వేలు బా ్యంకుల ద్వారా రుణాలు ఇచ్చామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 1438 మంది విద్యార్థులకు 2 జతల చొప్పున ఏకరూప దుస్తులు కుట్టేందుకు, టైలరింగ్ పనులకు రూ.2 లక్షల14 వేలు సమభావన మహిళ సంఘాలకు అందజేశామని అన్నారు. మండల సమాఖ్య, 23 గ్రామ స్థాయి సమాఖ్యలు పరిధిలో గల 679 సమభావన మహిళ సంఘాలు అభివృద్ధికి, 20 వికలాంగుల సంఘాల అభివృద్ధికి సంఘాల సభ్యులంతా ప్రభుత్వ పథకాలను సక్రమంగా ఉపయోగించుకోవాలని సద్వినియోగం చేసు కోవాలని, సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సమావేశంలో సంఘాల లీడర్లు, సంఘాల సభ్యులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు తగుజాగ్రత్తలు తీసుకోవాలి

*పెద్దవూర మే 20 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకున్నప్పుడే ప్రమాదాలను నివారించవచ్చని ఎస్ఐ వీరబాబు అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నల్లగొండ డి టి ఆర్ బి, నల్లగొండ పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో చలకుర్తి గ్రామంలో సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకోవాల్సి న జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, ప్రమాదాలు జరిగినా వెంటనే క్షతగాత్రులకు అందించే ప్రథమ చికిత్స గురించి అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు ఉపయోగించడం వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది లోకేష్ రెడ్డి, హరిలాల్, హుస్య నాయక్, నల్లగొండ డి.టి.ఆర్.బి నుంచి హెడ్ కానిస్టేబుల్ కేఎం. రాజు, పోలీస్ కళాబృందం నుండి పురుషోత్తం, చంద్రశేఖర్, సత్యం, మురళి, గ్రామ పెద్దలు మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## తిప్పర్తి అభివృద్ధికి మంత్రి కోమటిరెడ్డి ఎనలేనికృషి

*మే 20 ప్రభాత వార్త తిప్పర్తి*



తిప్పర్తి మండల కేంద్రం తిప్పలమ్మ గూడెం పరది లోని వ్యవసాయ భూములకు దారి నిర్మాణ పనుల ను ప్రారంభించడం జరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాంత వ్యవసాయ రైతులు తమ భూములకు సరియైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తిప్పలమ్మ గూడెం ఆవాస ప్రాంతాలు బండ్ల బాయి, సుంకర బోయిన కాలనీ వాసులు సరైన రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.స్థానిక రైతుల ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, తక్షణమే స్పందించి రైతుల సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈరోజు తిప్పలమ్మ గూడెం గుడి దగ్గర నుండి మారకమ్మ బండ వైపు దారి మట్టి పనులు ప్రారంభించారు. అదేవిధంగా తిప్పర్తి కన్నె కల్లు రోడ్డు నుండి చెరువుపల్లి శివారు భూముల వరకు దారిలో మట్టి పనులు ప్రారంభించారు.కనేకల్ రోడ్డు నుండి చెరువుపల్లి గ్రామాన్ని కలిపే ఈ రోడ్డు నిర్మాణం వలన చెరువుపల్లి నుండి తిప్పర్తి మండల కేంద్రం మధ్యన దూరం తగ్గనున్నది.ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, తిప్పర్తి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం సుధీర్, తిప్పర్తి మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్లె ఎల్లయ్య మాట్లాడుతూ..మంత్రివర్యులు వెంకట రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే రైతుల సమస్యను పరిష్కరించినందుకు తిప్పర్తి ప్రజలు రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాను. తిప్పర్తి మండలం మీద ప్రత్యేక శ్రద్ధతో, మంత్రి ఇక్కడి సమస్యల పరిష్కారానికి చర్యలు. తీసుకుంటున్నారు.ఎస్ ఎల్ బి సి కాలువ ద్వారా తిప్పలమ్మ కుంటకు నీటి సౌకర్యం కల్పించే విషయం కూడా మంత్రి దృష్టికి తీసుకు వెళ్తాం. మండల కేంద్రంలో అభివృద్ధి పనులు మరియు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతున్న మంత్రి గారికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో గోలి మాధవరెడ్డి. గుర్రం మాధవరెడ్డి. వల్లపు రెడ్డి మధుసూదన్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి. గుర్రం శ్రీనివాస్ రెడ్డి. తోట సత్తిరెడ్డి. దేవి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. పెద్దిరెడ్డి.గోంద్ర పిచ్చయ్య. మేడబోయిన శివ యాదవ్. దూదిమెట్ల కోటేష్ యాదవ్. దోరేపల్లి శ్రీనివాస్.పాల్గొన్నారు.

## జర్నలిస్టుల జాతరను జయప్రదం చేద్దాం

*నల్లగొండ .ప్రభాతవార్త .మే 20*

తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ కు జర్నలిస్టు సమాజం స్వచ్ఛందం గా తరలివచ్చి జయప్రదం చేయా లని టీయూడబ్ల్యూజె నల్లగొండ జి ల్లా అధ్యక్షుడు గుండగోని జయ శంకర్ గౌడ్ కోరారు. టీజెఫ్ ఆవి ర్భావ దినోత్సవం రోజు ఈనెల 31 వ తేదీన 25 సంవత్సరాల సంద ర్భంగా హైదరాబాద్ లో నిర్వహిం చే రజతోత్సవ సభకు జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండలో టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2001 మే నెలలో తె లంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్ విర్భవించి0ద న్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉ ద్యమంలో ముందు వరుసలో నిల బడి రాష్ట్ర సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజెఎ ఫ్ఏర్పడి 25 సంవత్సరాలు , పూర్తి అవుతున్న సందర్భంగా హైదరా బాద్ లోని జలవిహార్ లో ఖిజర్నలిస్ట్ ల జాతర ఖిను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్ని రాజకీయ పార్టీ ల ముఖ్యులు హాజరవుతారన్నా రు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రవితోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి జర్న లిస్టు సోదరులు కావాలని అన్నా రు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సార్ అధ్యక్షతన రజతోత్సవ సభను ని ర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, యూనియన్ జిల్లాప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలింక గురుపా దం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్య క్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి స ల్వాది జానయ్య, నాయకులు కం ది వేణు, శ్రీనివాస్, దండంపల్లి రవి కుమార్, ఉబ్బని సైదులు, ఓడపల్లి మధు, ముచ్చర్ల శ్రీనివాస్, పెద్దగోని మధు, మహేశ్వరపు రాంప్రసాద్, రె మిడాల మధు, పాలకూరి శేఖర్, జాజాల కృష్ణ, భాస్కర్ , వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పైపుణ్యాలతో కూడిన విద్యను అందించాలి

*పెద్దవూర మే 20 ( ప్రభాతవార్త*



విద్యార్థులకు నైపుణ్యాలతో కూడిన విద్యను అందించాలని మండల విద్యాధికారి తరి రాము అన్నారు. మంగళవారం ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్యంతర శిక్షణలో భాగంగా భాగంగా మొదటి రోజు శిక్షణను మండల విద్యాధికారి తరి రాము , మండల నోడల్ అధికారి శేషు, మండల రిసోర్స్ పర్సన్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన శిక్షణ తరగతులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల గణిత నైపుణ్యంలో ప్రావీణ్యత సాధించే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని ఆయన అన్నారు. పాఠశాలల సమయపాలన పాటించి ప్రతిరోజు ఆన్లైన్లో ద్వారా విద్యార్థుల హాజరు నమోదు చేయాలని సూచించారు. ఈ నెల 24 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యార్థులకు చదవడం రాయడం సామర్థ్యాలను పాటించడానికి కావలసిన పద్ధతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి

*నిడమనూరు ప్రభాతవార్త మే 20*



నిడమనూర్ మండలం మార్ల గడ్డ తండా గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మంగళవారం నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగిఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, రాష్ట్ర యువ నాయకులు ఎడవల్లి వల్లబ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డెలికేట్ నెంబర్ ముంగి శివ మారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొండా శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మైసయ్య, చరక శ్రీను, బత్తుల యాదగిరి దయాకర్ రెడ్డి, నాగిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొండ రామయ్యకు నివాళులర్పించిన మల్లారెడ్డి

*రామన్నపేట, మే20 ప్రభాతవార్త*

మండలంలోని నిధానపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండా శేఖర్ గౌడ్ తండ్రి అయిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండ రామయ్య సోమవారం మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పార్టీ నాయకులతో కలిసి మంగళవారం రామయ్య మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఆయన వెంట శేఖర్ గౌడ్ ,మందడి రవీందర్ రెడ్డి, గురజాల అంజిరెడ్డి, వనం చంద్రశేఖర్, అమరేందర్, బుచ్చిబాబు , కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్ ,అమరేందర్, బత్తుల నవీన్, వంగాల శీను , యాదగిరి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ బడులలో పిల్లల సంఖ్య పెంచాలి

కోదాడ, మే 20, ప్రభాతవార్త:
ప్రభుత్వ బడులలో పిల్లలను చేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల మండల స్థాయి ఉపాధ్యాయుల వృత్తంతర శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 20 నుండి 24 వరకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమంలో సమయపాలన పాటించాలని, శిక్షణ అంశాలను అవగాహన చేసుకుని ఉపాధ్యాయులు పాఠశాలబోధనలో అమలు చేసి విద్యాభివృద్ధికి తోడ్పడాలన్నారు. 2025 26 విద్యా సంవత్సరంలో ప్రతి పాఠశాల యందు పిల్లల సంఖ్య పెంచడానికి ప్రతి ఉపాధ్యాయుడు బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో ఉన్న ప్రత్యేకతలు,



వసతులను తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లి ఇంటింటికి తిరిగి పిల్లల నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని కోరారు. ఆధునిక టెక్నాలజీ కంప్యూటర్ పరికరాలను బోధనోపకరణాలుగా ఉపయోగించుకొని నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రతి సబ్జెక్టు యందు చదవడం, రాయడం అర్థమెటిక్ చతుర్విధ ప్రక్రియలను సాధించడం, ప్రతి ఉపాధ్యాయుడు ప్రతిరోజు ఒక గంట ప్రత్యేక శ్రద్ధతో పాఠశాల ప్రారంభం నుండి 60 రోజుల కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలు చేయాలన్నారు. విద్యార్థులు అభ్యసనా సామర్థ్యాలను సాధించడానికి సరైన వాతావరణాన్ని పాఠశాల తరగతి గదిలో కల్పించడంలో ఉపాధ్యాయుడు శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలు బోధనా నైపుణ్యాలతో పాఠ్యప్రణాళిక తయారు చేయడం చేసుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల సామర్థ్యాల సాధనలో ప్రత్యేక దృష్టి పెట్టాలని, శిక్షణ ద్వారా అవగాహన చేసుకున్న అంశాలను పాఠశాలలో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం మార్కండేయ, రిసోర్స్ పర్సన్ రవిచందర్, పద్మ, స్రవంతి, అంకులయ్య, రామా నాయక్, వేణుబాబు, సుమయ్య పర్వీన్, అజీముద్దీన్, లీలీ శ్రీనివాస్, సీఆర్పీలు సుజాత, సురేష్, సీతారాం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం

ప్రభాత వార్తా కేతేపల్లి మే 20
మండల పరిధిలోని కొసనగోడు మరియు భీమారం గ్రామములలో కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు 11 అంకెల గుర్తింపు సంఖ్య ఇచ్చేందుకు చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం క్లస్టర్ ఏ ఈఓల ద్వారా చేయడం జరిగింది, ప్రతి రైతు వారి ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకంఆధార్ లింక్ అయిన ఫోనుతో మీ క్లస్టర్ పరిధిలోని వ్యవసాయ విస్తరణాధికారి ఏ ఈఓలను సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో రైతు గుర్తింపు సంఖ్య ఫార్మర్ ఐడెంటిటీ నెంబర్ కొరకు నమోదు చేసుకోవాలి, కేంద్ర ప్రభుత్వం



రైతులకు అందించే పథకాలు లబ్ధి పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్లో11 అంకెల రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి కేంద్ర ప్రభుత్వ పథకాలు, పీఎం కిసాన్,ఇలాంటి ఇతర పథకాలు రైతులకు అందాలంటే రైతు గుర్తింపు సంఖ్య తప్పనిసరి. కావున రైతుసోదరులకు తెలియజేయునది ఏమనగా మీ క్లస్టర్ పరిధిలోని ఏ ఈ ఓ లు వారి వారి క్లస్టర్లలోని గ్రామాలలో అందుబాటులో ఉంటారు,కావున రైతులు మీ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకంతెలంగాణ రాష్ట్రంలో ఉన్న భూమి పాస్ పుస్తకాలు అన్నీ తీసుకొని రావాలి, ఆధార్ లింక్ అయిన ఫోను నెంబరు తో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసుకోగలరు,కార్యక్రమంలో ఏ ఈఓ బాలరాజు,ఉమేష్ మరియు రైతు సోదరులు పాల్గొన్నారురైతుల విశిష్ట సంఖ్యకు. రాష్ట్రంలో అమలయ్యే రైతుభరోసా, రుణమాఫీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదు.

# నూతన ఆలయాలలో విగ్రహ ప్రతిష్ఠాపనలు

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 20
నార్కట్పల్లి పట్టణ కేంద్రంలోని నాలుగు గ్రామ దేవతల ఆలయాలు శిథిలావస్థకు చేరడంతో పురప్రముఖులు,కుల పెద్దలతో కలిసి తీర్మానం చేసుకుని దాతల సహకారంతో ఆయా ఆలయాలను పునర్నిర్మించారు.కార్యక్రమాలలో ముత్యాలమ్మ, మారెమ్మ, కోటమైసమ్మ, కట్టమైసమ్మల విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని సిద్ధాంత కళాప్రపూర్ణ బేతోజు సత్యనారాయణ శాస్త్రి సూచనల మేరకు ఈ నెల 29 నుండి ప్రారంభిస్తున్నట్లు ఆలయ నిర్మాణ కమిటీసభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.29 గురువారం సాయంత్రం అన్ని ఆలయాలలో టెంకాయలు సమర్పించి అర్చనలు, గణపతి పూజ, స్వస్తిపుణ్యాహ వాచనము, దీక్షాకంకణధారణ, ఋత్విగ్వరణము, అంకురార్పణము, మంటపస్థాపనలు, గ్రామోత్సవము, ఊరేగింపు, అగ్ని ప్రతిష్ఠ, జలాధివాసము, మంత్రపుష్పము,మంగళహారతి,తీర్థప్రసాద వితరణ. 30వ తేదీ శుక్రవారం రోజు ఉదయం గణపతి పూజ, స్థాపిత మంటప దేవతాపూజలు, ధాన్యాధివాసము, హోమములు, మూలమంత్ర హోమములు, జపములు, సర్వదేవతా హోమములు, సాయంత్రం గణపతి పూజ, స్థాపిత మంటప దేవతాపూజలు, పుష్పాధివాసం, ఫలాధివాసము, వస్త్రాధివాసము, ధనాధివాసము, అంగహోమము, స్వర్ణ హోమము, మూర్తి హోమము, కళాహోమములు, శయ్యాధివాసము, మంత్రపుష్పము, మంగళహారతి,తీర్థప్రసాద వితరణ.31న శనివారం ఉదయం 6 గంటలకు గణపతి పూజ, మంటప దేవతాపూజలు, గర్తన్యాసము,బీజన్యాసము, రత్నన్యాసములు, యంత్ర పూజలు నిర్వహించిన అనంతరం 8:15 నిమిషాలకు యంత్రస్థాపన, విగ్రహాల ప్రతిష్ఠలు, అష్టదిక్పాలక బలిహరణ, దృష్టి కుంభం, కుష్మాండ బలి సమర్పణ, మహాకుంభప్రోక్షణ, దర్శనములు, మహాదాశీర్వాదము,సన్మానములు, 10 గంటలకు ఊరబోనములు సమర్పణ, జూన్ 1వ తేదీ ఆదివారం ప్రతి ఇంటి వారు బంధు జన సమాగమముతో విందు భోజనము స్వకరించాలని నిర్ణయించారు.ప్రతి రోజు నిర్వహించు కార్యక్రమాలలో గ్రామ ప్రజలు విగ్రహాలకు ప్రతి ఇంటి నుండి నీరు, బియ్యం, పళ్ళు, పసుపు,పూలు, వస్త్రాలు,రూపాయలు సమర్పించి అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని తెలిపారు. బియ్యం పోసుకుని బోనం సమర్పించాలని సూచించారు.

## శోభాయాత్రను జయప్రదం చేయండి

నార్కట్పల్లి ప్రభాతవార్త మే 20
హనుమాన్ జయంతి సందర్భంగా ఈ నెల 22తేదీ గురువారం రోజున సాయంత్రం 4.30కి నార్కట్ పల్లి శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామీ దేవస్థానం నుండి పట్టణ రోడ్డు మార్గంలో భారీ శోభాయాత్ర నిర్వహించబడును కావున హిందూబంధువులు అందరూ పార్టీలకు అతీతంగా



ప్రాంతాలకు అతీతంగా శ్రీరాముడి భక్తులుగా హనుమంతుడి సైన్యంగా కాషాయ వీరులమై జై శ్రీరామ్ నినాదాలతో హనుమాన్ శోభయంత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు నడింపల్లి లింగస్వామి ఒక ప్రకటనలో కోరారు.

## నకిలీ విత్తనాలతో మోసపోవద్దు....

చండూరు,20మే,ప్రభాతవార్త:
నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి రైతులు మోసపోవద్దని భారతీయ జనతాపార్టీ నాయకులు(తెలంగాణ ఉద్యమకారులు) కళ్లం సురేందర్‌రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ కొందరు వ్యాపారస్తులు గ్రామాల్లో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నారని రైతులు గుసగుసలాడుతున్నారని అన్నారు.అలాంటివారివద్ద కొనుగోలు చేయవద్దని,లైసెన్స్ పొందిన డీలర్లవద్ద మాత్రమే విత్తనాలు,ఎరువులు,పురుగుల మందులు కొనుగోలు చేయాలని ,అదేవిదంగా డీలర్‌నుండి బిల్లు తీసుకోవాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు కారింగు లింగస్వామిగౌడ్,సోము కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## మారిన విద్యుత్ శాఖ అధికారిక ఫోన్ నెంబర్లు!!

## అందుబాటులోకి కొత్త ఫోన్ నెంబర్లు

చిట్యాల రూరల్, మే 20, ప్రభాతవార్త :
నల్గొండ జిల్లా చిట్యాల మండలం పరిధిలోని విద్యుత్ శాఖ ఏఈ, విద్యుత్ సబ్ స్టేషన్లు, లైన్ మెన్లకు సంబంధించిన అధికారిక ఫోన్ నెంబర్లను మార్పు చేసినట్లు చిట్యాల ట్రాన్స్ కో ఏఈ రవీందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి వరకు విద్యుత్ శాఖలో ఉన్న అధికారిక నెంబర్లు ఇక పని చేయవు. ఈ విషయాన్ని మండలంలోని ప్రజలందరూ గమనించాలి. నేటి నుండి కొత్తగా వచ్చిన అధికారిక ఫోన్ నెంబర్లలో ఏఈ, సబ్ స్టేషన్లు, లైన్ మెన్లు అందుబాటులో ఉండనున్నారు.

### ఏఈ, సబ్ స్టేషన్ కొత్త ఫోన్ నెంబర్లు

చిట్యాల ఏఈ నెంబర్ 87124 69193, గుండాంపల్లి సబ్ స్టేషన్ నెంబర్ 87124 69357, నేరడ సబ్‌స్టేషన్ 87124 69358, ఆరెగూడెం సబ్ స్టేషన్ 87124 69359, చిట్యాల సబ్ స్టేషన్ నెంబర్ 87124 69360, వెలిమినేడు సబ్ స్టేషన్ 87124 69361, ఉరుమడ్ల సబ్ స్టేషన్ 87124 69362, వనిపాకల సబ్ స్టేషన్ కు 87124 69363 నెంబర్లను కేటాయించారు.

### లైన్ మెన్ కొత్త ఫోన్ నెంబర్లు

నేరడ లైన్‌మెన్ నెంబర్ 87124 69293, ఉరుమడ్ల లైన్ మెన్ 87124 69294, వెలిమినేడు లైన్ మెన్ 87124 69295, వనిపాకల లైన్ మెన్ 87124 69296, చిట్యాల టౌన్ ఏ లైన్ మెన్ 87124 69297, చిట్యాల టౌన్ బీ లైన్ మెన్ 87124 69299, గుండ్రాంపల్లి లైన్ మెన్ 87124 69298, చిన్నకాపర్తి లైన్ మెన్ 87124 69300, పెద్దకాపర్తి లైన్ మెన్ కు 87124 69301 కొత్త నెంబర్లను కేటాయించారు.

## 14వ విడత సోషల్ ఆడిట్ ప్రజా వేదిక





. ప్రభాతవార్త కేతేపల్లి మే 20
నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం లో ఈరోజు ఉదయం 11 గంటలకు కేతేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది, 12 5 2025 నుండి 195 2025 వరకు గ్రామపంచాయతీలలో తడిఖీలు చేసి గ్రామసభలు నిర్వహించి ఈరోజు ప్రజా వేదిక నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో నవీన్ అడిషనల్ డిఆర్ డిఓ, వేణుగోపాల్ డివిఓ, శ్రీనివాస్ రావు ఎంపీడీవో, నాగలక్ష్మి ఎం పిఓ, సంపత్ ఏపీఓ, శ్రీకాంత్ ఎస్ఆర్పి, సురేందర్ ఏ పిఓ, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం



నార్కట్పల్లి ప్రభాతవార్త మే 20
నార్కట్పల్లి పట్టణంలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో ఈనెల 22వ తేదీన జరగనున్న శ్రీ హనుమాన్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయి వేడుకలలో పాల్గొనాలని కోరుతూ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంను ఆలయ అర్చకులు, కమిటి సభ్యులు,గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ఆహ్వానితులుగా రావలసిందిగా కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు గుండెపుడి జానకిరామ శర్మ, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, దోసపాటి ప్రసాద్, దోసపాటి కోటయ్య, పసునూరు దయాకర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జేరిపోతుల భరత్,పసునూరి రమేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# పచ్చి రొట్టె ఎరువు వినియోగంతో భూసారాన్ని పెంచుకోవచ్చు

త్రిపురారం. ప్రభాతవార్త:

రైతులు పర్యావరణ పరిరక్షణతో పాటు పచ్చి రొట్టె ఎరువులను వినియోగించి భూసారాన్ని పెంచుకోవచ్చని కంప సాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ జి. శివప్రసాద్, సంధ్యారాణిలు అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " రైతుల ముం గిట్లో శాస్త్రవేత్తలు " అనే అవగాహన కార్యక్రమం మంగళవారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసార పరీక్షల కనుగుణంగా విత్తనాల ఎంపిక తో పాటు, పంట మార్పిడి చర్యలను చేపట్టి సమగ్ర నేటి యాజమాన్య పద్ధతులు పాటించి నీటి ఆదాతో మెరుగైన ఫలితాలు సాధించవచ్చున్నారు. రసాయనకి ఎరువుల వినియోగాన్ని తగ్గించి నేలతల్లి ఆరోగ్యాన్ని పరీక్షలతో పాటు సుస్థిర ఆదాయ మార్గాలను అన్వేషించి అందుబాటులో ఉన్న యాంత్రికరణను వినియోగించుకొని కూలీల కొరతను నివారించి పెట్టుబడులు తగ్గించుకోవచ్చున్నారు. అనంతరం ఫాక్స్ వైస్



చైర్మన్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం వాన కాలం సీజన్ ప్రారంభమవుతున్నందున సకాలంలో నాణ్యమైన విత్తనాలను రైతులకు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విత్తనాభివృద్ధి సంస్థ అధికారి నసీమా, మాజీ ఎంపీటీసీ అంబటి రాము, రైతులు నాయిని సంతోష్, పుట్టల సైదులు, సంపత్, నరేష్ తదితరులున్నారు.

## షాడో ఖాన్ కరాటే లో విద్యార్థుల ప్రతిభ

త్రిపురారం. ప్రభాతవార్త:

అమికల్ స్పోర్ట్స్ అకాడమీ, విజయ్ మార్షల్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఇండో నేపాల్ ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ లో మండల కేంద్రం చెందిన విద్యార్థులు ప్రతిభ చాటినట్లు కరాటే శిక్షకులు కందుల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు ఆత్మ రక్షణ కొరకు ఆత్మస్థైర్యం కల్పించే మార్షల్ ఆర్ట్స్ కరాటే ను నేర్చుకోవడం చాలా అవసరమ న్నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన ఏ. వేదన్, బి, నిహాల్, బి. దక్షి త్, జి జ్ఞానేశ్వర్, కే. అభినవ్, హర్షిక, భవాని, వైష్ణవి, డింపుల్ తదితరులు జిల్లా



పాలనాధికారిని కలుసుకొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు" హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ " అందుకున్న వారిని ఆమె అభినందించి నట్లు తెలిపారు.

## విద్యుత్ శాఖ ఫోన్ నెంబర్ల మార్పు.

త్రిపురారం. ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ లిమిటెడ్ విద్యుత్ శాఖ త్రిపురారం సెక్షన్ పరిధిలోకి వచ్చే వివిధ స్థాయి అధికారుల, విద్యుత్ ఉప కేంద్రాల ఫోన్ నెంబర్లు మారినట్లు విద్యుత్ ఏఈ అ డావత్ బాలునాయక్ తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ( ఆపరేషన్)8712469394, ఏడీఈ మిర్యాలగూడ రూరల్ 8712469397, ఏ ఈ త్రిపురారం 8712469400, మాటూరు విద్యుత్ ఉ ప కేంద్రం 8712469420, త్రిపురారం విద్యుత్ ఉపకే ంద్రం 8712469421, కామారెడ్డి గూడెం విద్యుత్ ఉప కేంద్రం 8712469422 నెంబర్లను వినియోగదారులు సంప్రదించి మెరుగైన సేవలు పొందాలన్నారు.

## ఈఎస్ఐ డిస్పెన్సరీనీ ఆసుపత్రి స్థాయికి పెంచాలని నిరసన

మిర్యాలగూడ మే 20 ప్రభాతవార్త

మిర్యాలగూడ లో ఉన్న ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆస్పుత్రి స్థాయిని పెంచి సొంత భవనం నిర్మించాలని కోరుతూ బిఆర్ఎస్వి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ మిర్యాలగూడ ఈఎస్ఐ డిస్పెన్సరీ వరంగల్ జాయింట్ డైరెక్టర్ ఆధీనంలో ఉండటంతో ఈఎస్ఐ అవసరమైన మెడిసిన్స్ జాయింట్ డైరెక్టర్ ఆదేశాలతో అందించడం లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఇండ్రస్టియల్ ప్రాంతం కావడంతో సభ్యుల సంఖ్య పెరిగినందున్న భవన నిర్మాణం చేసి సేవలందించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సర కాలం నుంచి ప్యానల్ హాస్పిటల్స్ కి రెన్యువల్ చేయక పానెల్ హాస్పిటల్ అందుబాటులోకి రావటం లేదన్నారు. దీంతో హాలియా, సూర్యాపేట, దామరచర్ల లో ఉన్న ప్యానల్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పనిచేసే కార్మికులు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈఎస్ఐ ఐపి హాస్పిటల్లలో ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు కల్పిస్తున్న క్యాష్ లెస్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పట్టెం శ్రీనివాస్, సెక్రటరీ అహ్మద్ పాషా, హెచ్ఆర్పిడబ్లుఎఓ జిల్లా ఉపాధ్యక్షులు నజీర్, దశరథ, లక్ష్మీ మ్నారాయణ, మహమూద్, సుధాకర్, భూపతిరావు, వెంకట్రావు, నాగరాజు, లక్ష్మణ్, రైస్ మిల్ డ్రైవర్స్, వర్కర్స్ పాల్గొన్నారు



## ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ లో 11వ ర్యాంకు సాధించిన నిఖిల్ రెడ్డి

మిర్యాలగూడ మే 20 ప్రభాతవార్త



యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ఇండియన్ ఫారెస్టు సర్వీస్ (ఐఎఫ్ఎస్) పరీక్షల నేడు ప్రకటించిన ఫలితాల్లో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన చాడ నిఖిల్ రెడ్డి 11వ ర్యాంకు సాధించారు. మిర్యాలగూడ పట్టణం వాసవీ కాలనీకి చెందిన చాడ శ్రీనివాస్ రెడ్డి, సునందలు తనయుడు నిఖిల్. 9, 10తరగతులు మిర్యాలగూడలో అభ్యసించి 2012లో పదో తరగతి ఏపీలోని గూడవల్లి కేకేఆర్ గౌతం స్కూల్లో, 2014లో చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, 2018లో న్యూ డిల్లీ ఐఐటిలో చదివి 91 ర్యాంకు సాధించారు. కొన్నాళ్ళు సాప్టు వేర్ ఉద్యోగం చేసిన అప్పటి నుండి సివిల్స్ సర్వీస్ పరీక్షలకు సిద్ధమయ్యాడు. ఇటీవల యుపిఎస్సీ నిర్వహించిన సివిల్స్ పరీక్షలలో ఇండియన్ ఫారెస్టు సర్వీస్ లో 11వ ర్యాంకు సాధించాడు. నిఖిల్ తల్లిదండ్రులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. తండ్రి శ్రీనివాస్ రెడ్డి వేములపల్లి మండలం శెట్టిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు, తల్లి సునంద స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా, అక్క నల్లగొండ ఆర్ అండ్ బి డివిజన్ లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పని చేస్తున్నారు. ఐఎఫ్ఎస్ లో 11వ ర్యాంకు సాధించడం పట్ల ఆనందం, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## ఎదుళ్ల. సత్యనారాయణ రెడ్డి కుటుంబాన్ని పరామర్శ

నిడమనూరు ప్రభాతవార్త మే 20

నిడమనూరు మండలంలోని రాజన్న గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఎదుళ్ల నరసింహారెడ్డి పెద్ద కుమారుడు రిటైర్డ్. డి ఈ. సత్యనారాయణ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో మంగళవారంనాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఎదుళ్ల. సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబాన్ని పరమశించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు వల్లబ్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకత్ సత్యం కాంగ్రెస్ పార్టీ డెలికేట్ నెంబర్ , ముంగి శివ మారయ్య,. మండల పార్టీ నాయకుడు కొండ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సహకార సంఘం చైర్మన్, మజ్జిగపు దయాకర్ రెడ్డి దేవి రెడ్డి నాగిరెడ్డి,ఎదుళ్ల శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, చరక శ్రీను బత్తుల అశోక్, బత్తుల యాదగిరి, నరేందర్, కట్నం వెంకట్ కాట్నం రవి తదితరులు పాల్గొన్నారు.




## కూలీలకు పని ప్రదేశాలలో వసతులు కల్పించాలి

### -రైతు సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త

గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగాకేంద్రం పిలుపు మేరకు మంగళవారం మిర్యాలగూడ మండలం తుంగపాడ్‌లో ఉపాధిహామీ కార్మికులతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలతో సాధించుకున్న ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని,అందులో భాగంగా బడ్జెట్లో ఈ పథకానికి నిధులు తగ్గిస్తూ వస్తుందన్నారు. ఈ పథకం కాపాడుకోవడంతో గ్రామీణ పేదలకు ఎంతో ఉపాధి లభిస్తుందని, దీని కోసం పోరాటాలు చేయాల్సి న అవసరం ఉందన్నారు.ఉపాధి హామీ పథకం కింద 365 రోజులు పని కల్పించాలని, రోజు కూలీ 600లు ఇవ్వాలని, పని ప్రదేశాలలోటెంట్, మంచినీరు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి మల్లు గౌతమ్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకట్‌రెడ్డి, కందుకూరి రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై పిచ్చి రొట్టె ఎరువుల విత్తనాలు

### -మండల వ్యవసాయాధికారి సైదానాయక్

మిర్యాలగూడ, మే 20 ప్రభాతవార్త

భూసారం,పంట దిగుబడుల గణనీయ పెరుగుదలకు పిచ్చి రొట్టె ఎరువులను వినియోగించుకోవాలనిమిర్యాలగూడ మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ తెలిపారు. మంగళవారం మండలంలోనినందిపాడ్ గ్రామంలో గల తెలంగాణ విత్తనాభివృద్ది సంస్థలో విత్తనాల నమూనా సేకరణ చేసి వాటిని ప్రయోగశాలకుపంపించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు భూసారాన్ని పెంచుకునేందుకు పచ్చిరొట్టెఎరువుల విత్తనాలైనా జీలుగు, జనుము, పిల్లి పెసర తదితర విత్తనాలను రాయితీపై అందిస్తున్నందున రైతులు తొలకరి వర్షాలు పడ్డప్పుడు చల్లుకొని పూత దశలో లేదా 45 రోజుల్లో కలియదున్ని వరి పంట వేసుకోవాలన్నారు.జీలుగులు 30కిలోల బ్యాగు రూ.2137.50, జనుము 40కిలోల బ్యాగు రూ.2510, పిల్లి పెసర 20కిలోల బ్యాగు రూ.2055స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో అందుబాటులో ఉన్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలన్నారు.



# ఖరీఫ్ లో రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలి

హుజూర్ నగర్ టౌన్, మే 20, (ప్రభాతవార్త) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాబోయే ఖరీఫ్ సీజన్ లో భాగంగా రైతులకు అన్ని రకాల ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం సిపిఐ పార్టీ కార్యాల యంలో జరిగిన ముఖ్య పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు రైతు భరోసా నిధులను వెంటనే విడు దల చేసి వారి ఖాతాల్లో జమ చేయా లని కోరారు.




రైతుబంధు నిధులు రైతుల కనీస అవసరాలకు ఎంతో ఉప యోగపడతాయని ఆయన అన్నారు. అనేక ప్రాంతాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సరైన సౌకర్యా లు లేకపోవడం వల్ల రైతులు ఇబ్బంది లు పడుతున్నారని కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. అకాల వర్షాల వల్ల తీవ్రంగా నష్టపో యిన రైతులను ఆదుకోవాలని అన్నారు. రైతులకు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావే శంలో సిపిఐ రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు యల్లవుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, గాంధీ రమణ తదితరులు పాల్గొన్నారు.




## నేడు మండలంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటన

చింతలపాలెం ( ప్రభాత వార్త) మే 20 : నేడు మండలంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటించనున్నారు. మండలంలోని నక్కగూడెం గ్రామంకు 11 గంటల సమయానికి చేరుకొని నక్కగూడెం లిఫ్ట్ ఎత్తి పోతల పనులను పరిశీలించనున్నారు. అనంతరం గం 12:30 నిమిషాలకు బుగ్గ మాధవరం కు చేరుకొని రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించి, సంబంధిత అధికారులతో ఇరిగేషన్ పనుల గురించి మాట్లాడనున్నారు. హుజూర్ నగర్ ఆర్డీవో శ్రీనివాసులు మంత్రి పర్యటించనున్న ప్రదేశాల స్థలాలను పరిశీలించారు. ఆయన వెంట తహసీల్దార్ సురేందర్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.

## ధనమూర్తి కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి

హుజూర్ నగర్ టౌన్, మే 20, (ప్రభాత వార్త



కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కి కాలి మోకుజారి కిందపడి చనిపోయిన పేద కల్లుగీత కార్మికుడు నర్సింగ్ ధన మూర్తి కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలని తెలంగా ణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మడ్డి అంజి బాబు అన్నా రు. మంగళవారం దివంగత కల్లుగీత కార్మికుడు నర్సింగ్ ధనమూ ర్తి భౌతిక కాయం పై సంఘ నాయకు లతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. గీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ధనమూర్తి కుటుంబాన్ని ప్రభుత్వము తక్షణ సహాయము 10 లక్షల ఎక్స్ గ్రేషియా తో పాటు బీసీ కార్పొరేషన్ నుంచి 25 వేలు అందించాలని కోరా రు. ధనమూర్తి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగా ఢ సానుభూతి సంతాపా న్ని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు తుమ్మల సైద య్య, జిల్లా కమిటీ సభ్యులు కుక్కడ పు రామకృ ష్ణ, గౌడ సొసైటీ అధ్యక్షు లు వల్లపు దాస్ కృష్ణ గౌడ్, బెల్లంకొండ చిన్న వెంకటేశ్వర్లు గౌడ్, కసాని వీర స్వామి గౌడ్, పల్ల వీరస్వామి గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిడివో కార్యాలయాన్ని ఇన్చార్జ్ సిఈవో తనిఖీ

చింతపల్లి,20మే,(ప్రభాతవార్త): విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదని ఇన్చార్జ్ సిఈవో



బాల్దూరి శ్రీనివాస రావు అన్నారు. ఎంపిడివో కార్యాలయాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పంచాయతీ నిర్వహణ, పారిశుద్ధ్య వివరాలు, సిబ్బంది పని తీరుపై ఆరా తీశారు. ఉపాధిహామీ పనులపై పలు సూచనలు చేశారు. మండలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పంచాయతీల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని సీఈవో ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఆయన వెంట ఎంపిడివో సుజాత, కార్యాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ధనమూర్తి మరణం బాధాకరం



హుజూర్‌నగర్‌టౌన్ మే 20 ప్రభాతవార్త

కల్లు గీత కార్మికుడు నర్సింగ్ ధనమూర్తిగౌడ్ ఆకస్మిక మరణం బాధాకరమని పలు పార్టీలు, గీత పనివారల సంఘం నాయకులు అన్నారు. సోమవారం తాటిచెట్టు పై మోకుజారి కిందపడి మరణించిన ధనమూర్తిగౌడ్ పార్థివ దేహానికి ఆయన నివాసగృహంలో పలు పార్టీలు, గీత పనివారల సంఘం నాయకులు పూలమాలలువేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలి పారు. కేవలంగీత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న ధనమూర్తి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్లావుల రాములు, గుండు వెంకటేశ్వర్లు, దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ, చెనగాని సైదులు, పొనుగుపాటి వాసుదేవరావు, ఎల్లావుల రమేష్, బత్తిని మల్లయ్య, నర్సింహా, దొంతగాని వెంకటేశ్వర్లు, పుట్ల లక్ష్మయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్‌గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, రాంశెట్టి రాము, పొనుగుపాటి జనార్దన్‌రావు, రహీమాబేగం, జక్కుల వెంకటేష్, చంటి, ముస్తాఫా పాలకూరి బాబు, బత్తిని సత్యనారా యణ, చెనగాని సైదులు, నర్సింగ్ వెంకటేశ్వర్లు, కుక్కడపు లింగయ్య, చెనగాని సత్యనారాయణ, నర్సింగ్ కాశయ్య, నర్సింగ్ సతీష్ పాల్గొన్నారు.

## రైస్ మిల్లు డ్రైవర్స్ నాయకులు ఐక్యంగా పనిచేయాలి



హుజూర్‌నగర్‌టౌన్ మే 20 (ప్రభాతవార్త

ఐఎన్‌టియుసి అనుబంధ రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఐక మ్యంగా సంఘం బలోపేతానికి కృషి చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. మంగళవారం రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో మాట్లాడుతూ ప్రతి కార్మికుడికి ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అందించేందుకు యూనియన్ తరపున కృషి చేస్తామన్నారు. సంఘంలో ఉన్న ఏ కార్మికుడికైనా సమస్యలు వస్తే పరిష్కరించేందుకు అన్ని సమయాల్లో అందుబాటులో నాయకత్వం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క తన్నీరు మల్లికార్జున్‌రావు, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, బెల్లంకొండ గురవయ్య, మేళ్లచెరువు ముక్కంటి, చలికంటి జానయ్య, మేకపోతుల వీరబాబు, కోలపూడి యోహాన్, కస్తాల సైదులు, సుదర్శన్, పాల్గొన్నారు.

## గోవులను తరలిస్తున్న వాహనం పట్టివేత

చింతపల్లి,20మే,(ప్రభాతవార్త): కొండమల్లేపల్లి నుండి హైదరాబాద్‌కు అశోక్ లేల్యాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 9మగ ఆవుదూడలను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ ఎం.రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మాల్ చెక్‌పోస్టువద్ద వాహనాల తనిఖీలో భాగంగా 2వాహనాలల్లో 9మగ ఆవు దూడ లను, ఆవులను ఒకదానిపై ఒకటి వేసి హింసిస్తూ కబేళాలకు తరలి స్తుండగా పట్టుకున్నట్లు, వాటికి ఎలాంటి అనుమతి లేదని గుర్తించి, వాహా నా లను స్వాధీనపరచుకొని, డ్రైవర్లు, పశువుల యజమానులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టుబడి చేసిన కోడె దూడలను వెటర్నరీ డాక్టర్‌వద్ద పరీక్షలు నిర్వహించి, గోవులను గురునానక్ గోశాల వెల్దాండకు

## శస్త్రచికిత్స చేసి పశువు కొమ్ము తొలగింపు



హుజూర్‌నగర్ రూరల్,మే20,(ప్రభాతవార్త): పశువులు పోట్లాడుకుని ఒక గేదె కొమ్ము విరిగి తీవ్ర రక్తస్రావం అవుతుంటే పశువైద్యులు శస్త్ర చికిత్స చేసి కొమ్మును తొలగించారు. హుజూర్‌నగర్ మండల పశువైద్యాధికారి కొణతం శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేపల సింగారం మిట్టగూడెం కాలనీకి చెందిన మాలోతు సైదులు కు చెందిన గేదె మరో గేదె మంగళవారం ఉదయం పోట్లాడుకున్నాయి. సైదులు కు చెందిన గేదె కొమ్ము విరిగి తీవ్ర రక్త స్రావం అవుతుండటంతో హుజూర్‌నగర్ పశువైద్యాధికారికి సమాచారం ఇవ్వారు. దీంతో అక్కడికి చేరుకుని రెండు గంటలపాటు శ్రమించి తలపై విజయవంతంగా శస్త్రచికిత్స చేసి కొమ్మును తొలగించి చర్మంతో కుట్లువేసినట్లు తెలిపారు. శస్త్రచికిత్స లో సిబ్బంది శేఖర్ పాల్గొన్నట్లు తెలిపారు. వేసవి కాలంలో పశువులు ఒక దానికొకటి పోట్లాడుకోకుండా పశుయజమానులు గమనిస్తూఉండాలని పశువైద్యాధికారి శ్రీనివాసరెడ్డి సూచించారు.

## శ్రావణ్ పేరిట సేవా కార్యక్రమాలు అభినందనీయం




హుజూర్ నగర్ టౌన్, మే 20, ప్రభాతవార్త : కస్తాల శ్రావణ్ కుమార్ పేరు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినంద నీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కస్నీరు మల్లికార్జున్ రావు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో ప్రధాన రహదారి శాంతి స్థూపం సెంటర్లో కస్తాల దిల్ మిత్ర మండలి దివంగత మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రావణ్ పేరిట ఏర్పాటుచేసిన చలివేంద్రం ను మంగళవారం ప్రారంభించి మాట్లాడు తూ వేసవికాలం ఎండలు విపరీతంగా ఉన్న సమయంలో స్థానికులకు బాటసారులకు దప్పిక తీర్చేందుకు ఉచితంగా చలి వేంద్రం ఏర్పాటు చేసి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని అభినందించారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మును ముందు మరింతగా చేస్తూ పట్టణ అభి వృద్ధిలో పాలుపంచుకోవా లని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గల్లా వెంకటే శ్వర్లు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కుక్కడపు మహేష్ గౌడ్, హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కోలపూడి యోహాన్, ఐ ఎన్ టి సి మండల అధ్యక్షులు మేళ్ల చెరువు ముక్కంటి. నాయకులు కస్తాల సైదులు, గంజి శివ, షేక్ అలీ, కందు కూరి రాము. గోపాల్ దాస్ కిరణ్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఆవుల హరి కృష్ణ, గోపి, పలువురు యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

నేరేడుచర్ల మే 20 (ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం ముకుందాపురం సబ్ స్టేషన్ పరిధిలోగల కల్లూరు ఫీడర్ కింద గల చెట్ల కొమ్మలను తొలగించనునందున ఈనెల 21న బుధవారం ఉదయం 8.00 గంటల నుండి 11.00 గంటల వరకు కల్లూరు డిస్ట్రిబ్యూషన్ లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనున్నందున వినియోగదారులు సహకరించాలని నేరేడుచర్ల ఇన్ చార్జి ఏఈ పందిరి శ్రీనివాస్ తెలిపారు

# తూ.. తూ.. మంత్రంగా సామాజిక తనిఖీ సభ

## సభకు హాజరు కాని కూలీలు..

## మమ అనిపించిన అధికారులు

ఆలేరు మే 20 ప్రభాతవార్త

ఆత్మకూరు మండల స్థాయి ఎం. ఎన్. ఆర్. ఈ. జి. ఎస్. సామాజిక తనిఖీ సభ నామ మాత్రంగా.. తూ.. తూ... మంత్రంగా కానిచ్చారు..... 20242025 సంవత్సరానికి గాను మండల పరిధిలోని 14 గ్రామపంచాయంతిల పరిధిలో చేపట్టిన పనులకు సంబంధించి సభలో తనిఖీ చేశారు.... పంచాయంతి కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది... కొన్ని గ్రామాలలో అదనంగా కూలీ సొమ్ము



చెల్లించడం, పనుల వివరాల బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, అవసరం లేని పనులకు ట్రాక్టర్లను వినియోగించడం లాంటివి బయటపడ్డాయి... మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 15వ, విడత సామాజికతనిఖీ ప్రజా వేదిక మంగళవారం మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ టి.నాగిరెడ్డి , డీ. వి.వో. మందాడి. ఉపేందర్ రెడ్డి, ఏ. వి. ఎం. ఆర్. ఆదిత్య వర్ధన్, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీ ఓ అనురాధ దేవి, ఏపీఓ అరుణకుమారి, టి. ఏ. ఎస్. రామచంద్రయ్య చారీ,మానస, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. వేతనాలకు రూ. 2,21,78,954, మెటీరియల్ కింద 41,49,047 రూపాయలు మొత్తం2,63,28,001=00 రూ. ల కు సామాజిక తనిఖీ నిర్వహించినట్లు చెప్పారు. ఈ. సి 611=00, టి. ఏ. ఎస్. 13071=00, పి. ఎస్.1000=00, ఎఫ్. ఏ. ఎస్ 1653=00 మొత్తం 16,335=00 రూపాయలు రికవరీకి ఆదేశించారు.

# స్నేహితుని కుటుంబానికి ఎస్. ఎస్. సి. బ్యాచ్ సాయం

రాజాపేట, మే 20 ప్రభాతవా ర్త

రాజపేట ఉన్నత పాఠశాల1999 2000 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు బాధలో ఉన్న తోటి స్నేహితుని కుటుంబానికి మంగళవారం ఆర్థిక సాయం అందించారు. రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన ఠాగూర్ గణేష్ సింగ్ కుమార్తె సన హైదరాబాదులో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించింది. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు వెంటనే స్పందించారు. తోచిన విధంగా ఆర్థికంగా పోగుచేసి మిత్రులందరికీ సహకారంతో తోటి స్నేహితుడు గణేష్ సింగ్ కు



55,000 రూపాయల నగదు ను అందజేసి ఓదార్చారు. మానసికంగా ధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో సందిల భాస్కర్ గౌడ్, ఠాకూర్ మనోజ్ సింగ్, సోమసాని వెంకటేష్, ఠాగూర్ సబితా రాణి, ప్రేమలత, నాగరాణి, భాగ్యలక్ష్మి ్ర, భానుమతి,అంకత్ శ్రీకాంత్, నంగునురి రాజేశ్వర్, నంగునూరు రాజేశ్వర్, మంచాల అనిల్ రాజా నంగునూరు సాగర్, ప్రేమలత, వేముల బాబురావు, జన్నపల్లి బాలరాజు రెడ్డి , మధు, స్వామి అడేవు గణేష్, ఆడెపు ఉపేందర్ , గొల్లన రవి, బిర్రు శ్యామ్ తో పాటు మిగతా మిత్రులు పాల్గొన్నారు. 2000 ఎస్ఎస్సి బ్యాచ్ ఐక్యత, స్పందన పట్ల రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, పలువురు పార్టీల నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

## అందరికీ గణిత సామర్థ్యాలు రావాలి

రాజాపేట, మే 20 ప్రభాతవార్త




ప్రాథమిక విద్య పూర్తయ్య సరికి ప్రతి ఒక్క విద్యార్థికి మోలిక భాష, గణిత సామర్థ్యాలు తప్పకుండా రావాలని ఎంఈఓ చందా రమేష్ అన్నారు. నాణ్యమైన విద్యా సాధనకు ఉపాధ్యాయులే కీలక పాత్ర వహించాలని రాజాపేట మండల విద్యాధికారి పిలుపునిచ్చారు. మంగళవారం రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ కోర్సు డైరెక్టర్ గా విద్యాధికారి చందా రమేష్ హాజరై ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని కొనియాడారు. ప్రాథమిక విద్య పూర్తయ్యే సరికి విద్యార్థులందరు మోలిక భాషా గణిత సామర్థ్య ములు రావాలన్నారు. అక్షరలక్యం సాధనకు ప్రతి ఉపాధ్యాయు డు బాధ్యత తో భోధనభ్యసన ప్రక్రియలతో పిల్లలకు మెరుగైన విద్య అందించాలని కోరారు. ఈ శిక్షణ లో తెలుగు గణితం ఆంగ్లం తో పాటు పరిసరాల విజ్ఞానా లలో విషయవిజ్ఞాన ఆటలు పాటలతో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజాపేట రఘునాథపురం ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, మనోజ్ కుమార్, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. రిసోర్స్ పర్సన్లు గా నమిల భరత్ కుమార్, కరుణాకర్, మహేందర్, భాస్కర్, నరేష్, సరిత, శ్రీధర్, రాజేశ్వరి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాజపేటలో హనుమాన్ స్వాముల ప్రదర్శన

రాజాపేట, మే 20 ప్రభాతవార్త



రాజపేట లోని హనుమాన్ మాలాధారణ భక్తులు మంగళ వారం ప్రదర్శన నిర్వహించారు. రాజపేట నుండి 41రోజుల దీక్ష ముగించుకుని మాల విరమణ కోసం గురుస్వామి ఎర్రగోకుల హనుమంతు ఆధ్వర్యంలో కొండ గట్టు బయల్దేరారు. రాజపేట వీధులగుండా రామనామ పారాయణ చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. స్వాములు సంగెం మధు, జెన్న సిద్ధులు, ఎర్ర గోకుల వినోద్, గొట్టిపాముల సాయి, సట్టు రవీందర్, ఐరేణి పర్శరాములు, సిరిపంగ శ్రీను, కోయ ఉపేందర్, దోమల అంజి, చుంచు ప్రవీణ్, అరిగె నారాయణ, పిట్కె గణేష్, మ్యాదరి ప్రవీణ్, తదితరులున్నారు.

## తిరంగా యాత్రలో పాల్గొన్న రాజాపేట నాయకులు



రాజాపేట, మే 20 ప్రభాతవార్త

ద్తేశ భద్రత కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఖి ఆపరేషన్ సిందుర్ ఖి తో శత్రువుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఘన వీర భారత జవాన్ల విజయానికి సంఘీభావంగా, వారి త్యాగాలకు గౌరవం తెలియజేయడానికి మంగళవారం భువనగిరిలో జరిగిన తిరంగా యాత్ర కార్యక్రమానికి రాజపేట మండల బిజెపి నాయకులు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ తో కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ జెండాలు చేత పట్టుకొని భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జ్యోతీరావుపూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ

ఆలేరు మే 20 ప్రభాతవార్త



ఆత్మకూరులోని విద్యుత్ డిస్కం సర్కిల్ కార్యాలయం ఆవరణలో మంగళవారం తెలంగాణ విద్యుత్ బిసి ఉద్యోగల సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతీరావుపూలే, సావిత్రిభాయి పూలే దంపతుల విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించరు.. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. పూలేదంపతుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని, బీసీ ఉద్యోగులు ఐకమత్యంగా ఉంటూ మందుకు సాగాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. విగ్రహా దాతలు గంగరాజు లక్ష్మీ ్మనర్సమ్మ, చంద్రయ్య దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రహ్మెందర్రావు, ప్రధాన కార్యదర్శి ముత్యం వెంకన్న, జిల్లా అధ్యక్షుడు మురళి, కార్యదర్శి శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజయ్య, ఉపేందర్, ఉప్పలయ్య, ఆలేరు ఏ ఈ వెంకటేష్, బిక్షపతి,లైన్మెన్ లు యాదగిరి, వెంకటేష్, సాగర్,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# యాదగిరి గుట్ట వార్త



## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి



తుర్కపల్లి, మే 20 ప్రభాత వార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఎంఈఓ వి .మాలతి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయిలోని సెకండరీ గ్రేడ్ టీచర్లందరికీ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణకు మండల పరిధిలోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ టీచర్లు హాజరైనారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రిసోర్స్ పర్సన్ గా అశోక్, శ్రీశైలం, సైదులు,, శ్రీధర్, భాస్కర్ రెడ్డి ,సంపత్ రెడ్డిలు వ్యవహరించారు. మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా పరిశీలకులుగా టి శ్రీహరి అయ్యంగార్ హాజరైనారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రసాయనాల వాడకం తగ్గించాలి



తుర్కపల్లి ,మే 20 ప్రభాతవార్త

రైతులు వ్యవసాయంలో రసాయనాల వాడకాన్ని తగ్గించాలని ఏవో శ్రీ ఉమా అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతులకు అవగాహన కల్పించడానికి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ యూరియాను వాడాలని, సాగునీటిని ఆదా చేయాలని, పంట మార్పిడి చేయాలని, పర్యావరణాన్ని పాడాలని ఇట్టి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ ఇందు ధర్ రెడ్డి, ప్రసన్న ఏఈఓ లు పృథ్వీరాజ్ ,రాకేష్, రైతులు ప్రభాకర్ రెడ్డి ,వాసుదేవ్ రెడ్డి, లక్ష్మీ ్మనరసయ్య, తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక హక్కులను కాపాడుకుందాం

ఆలేరు మే 20 ప్రభాతవార్త.



భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకోవడం నేడు కార్మిక వర్గం ముందు ఉన్న ప్రధాన లక్ష్యమని సిఐటియు జిల్లా నాయకులు మోరీగాడి రమేష్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో కార్మికుల చట్టాలను రద్దు చేయాలని జూన్ 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ప్లాకార్డు తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి దేవుని గుడి కట్టించడంలో ఉన్న శ్రద్ధ చదువుకున్న నిరుద్యోగులకు ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చెప్పినట్లుగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న నరేంద్ర మోడీ ఇప్పటివరకు ఎన్ని కోట్ల ఉద్యోగాలు ఇచ్చారు చెప్పాలని అని అన్నారు ఈ కార్యక్రమంలో అంగిరేకుల సత్యనారాయణ అధ్యక్షులు గోపాల జగన్ ఉపాధ్యక్షులు బండ సిద్ధులు జన్య సిద్దులు చిన్ని ప్రభాకర్ చిన్ని సుధాకర్ కొన్ని నరసింహ పోతార ప్రభాకర్ చందు గుమ్మడి కరుణాకర్

# ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజులు శిక్షణ

తిరుమలగిరి మే 20 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండలములోని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమం, జిల్లా లో శిక్షణా పొందిన మండల రిసోర్స్ పర్సన్స్ చే శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కోర్స్ డైరెక్టర్ !! మండలం విద్యాధికారి ఐ. శాంతయ్య మాట్లాడుతూ మండలం లోని ఉపాధ్యాయులను రెండు బ్యాచ్ లుగా ఏర్పాటు చేసి, సులభమైన పద్ధతిలో అర్థవంతముగా బోధన చేయడానికి మరియు, తెలుగు, ఆంగ్లము, గణితం, పరిసరాల విజ్ఞాన శాస్త్రములు మరియు ఫౌండేషన్ లిట్రసీ న్యూమరసీ పై 5 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఎన్ ఓ దామెర.



శ్రీనివాసులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి.అశోక్ రెడ్డిలు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట వార్త



## ధాన్యం కొనుగోలు ను వెంటనే పూర్తి చేయాలి

నూతనకల్. మే20ప్రభాత వార్త...



ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యం కొనుగోలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం దిగుమతి అయిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుల ఖాతాలో నగదు త్వరగా జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేసేంతవరకు రైతులు తమ ధాన్యపు రాశులపై పట్టాలు కప్పి ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎం సివిల్ సప్లై ప్రసాద్ తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఏవో మురళి బాబు సీసీలు ముత్తయ్య నిర్వాహకులు రైతులు ఉన్నారు.

## ఘనంగా లక్ష మల్లెల పూజ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా మంగళవారం 3 వ రోజు వేద పండితులు దరురి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా లక్ష మల్లెల పుష్పార్చన నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకం నిర్వహించి, నూతన పట్టు వస్త్రాలతో అలంకరణ చేశారు. స్వామి వారికి అష్టోత్తర పూజలు నిర్వహించి, వడమాల సేవ కార్యక్రమం నిర్వహించారు.దేవాలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపం వద్ద సామూహిక లక్ష మల్లెల పూజల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా 4 వ రోజు బుధవారం లక్ష నాగవల్లి దళార్చన( తమలపాకులతో) పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల 22 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన,స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడునని తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళా శాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్, సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహాదేవ్ దంపతులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, దరూరి శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీక చార్యులు భక్తులు వెంపటి సురేష్ పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తౌనుకునూరి వెంకటేశ్వర్లు, గజ్జి కృష్ణయ్య, బొమ్మిడి శ్రీనివాస్, రాచర్ల కమలాకర్, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, కొత్త రజిని, గుండా భవాని, నోముల విమల, కక్కిరేణి పద్మ, పోతుగంటి మల్లికార్జున్,సునీత, డాక్టర్ దుర్గాబాయి, అడ్వకేట్ రమాదేవి, బచ్చు నీరజ, గుండా సువర్ణ, పప్పా సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం అందజేత

నూతనకల్... మే20 ప్రభాతవార్త..



. మండల పరిధిలోని యడవెల్లి గ్రామానికి చెందిన గాజుల కలమ్మ ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు మంగళవారం పరామర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆర్థిక సహాయంగా ఒక క్వింటా బియ్యాన్ని ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో కొచ్చర్ల బాబు తూముల వెంకటేశ్వరరావు సంద జ్యోతి. గాజుల ఉపేందర్ గాజుల మల్లయ్య సాయిలు వెంకటేశ్వర్లు ఆంధ్రయ ఏర్పుల ఉప్పలయ్య వెంకన్న ప్రవీణ్ కృష్ణయ్య విజయ్ సుదర్శన్ అమృతయ సుందరయ్య కిషోర్ పరమేష్ ఏడుకొండలు భద్రయ్య నవీన్. తదితరులు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

..నూతనకల్..మే20 ప్రభాతవార్త..

మండలంలోని పేదలకు లయన్స్ క్లబ్ ఆఫ్ నూతనకల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏలేటి నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో మాత దయాగ్న క్లినిక్ !!పాలిక్లినిక్ లో లయన్స్ కంటి హాస్పిటల్ సూర్యాపేట వారి సౌజన్యంతో నూతనకల్ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేటికీ ఎంతోమంది ప్రైవేట్ ఆసుపత్రులలో చూపించుకోలేక అంధత్వం పొందుతున్నారని అన్నారు.అలాంటి వారికి ఉచితంగా లయన్స్ క్లబ్ వారు కంటి పరీక్షలు నిర్వహించారు. ప్రోగ్రాం చైర్మన్ గా షేక్ నాగుల్ మీరా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో విజన్ టెక్నీషియన్ స్వాతి,వీరేంద్ర చారి,క్యాంప్ మేనేజర్ లయన్ ఏలేటి నారాయణరెడ్డి క్లబ్ అధ్యక్షులు, లయన్ బందు కృష్ణయ్య, కార్యదర్శి లయన్ నాగం సుధీర్ రెడ్డి, కోశాధికారి లయన్ షేక్ నాగుల్ మీరా, కోఆర్డినేటర్ లయన్ సాబాది వెంకట్ రెడ్డి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్, మెంబర్షిప్ చైర్మన్ షేక్ యాకూబ్ అలీ, మహమ్మద్ ఇమామ్ అలీ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 100 మందికి పరీక్షలు నిర్వహించగా 30 మంది పరీక్షకు ఎంపికైనారు.వారిని సూర్యాపేట కంటి ఆసుపత్రికి తరలించి పరీక్షలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.




## ఐకెపి సెంటర్లలోధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

తుంగతుర్తి. మే 20.ప్రభాతవార్త..



ం కేంద్రాల్లో ధాన్యాన్ని త్వరగా కాంటాలు అయ్యేలా చూడాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు . మంగళవారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తేమ శాతం 17 వచ్చేలాగా ధాన్యాన్ని ఆరబెట్టుకోవాలని అన్నారు. దానిని కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కేంద్రాలలో రైతులకు కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా కాంటాలు వేసిన దాన్ని వెంట వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని అన్నారు లారీలు హమాలీల కొరతలేకుండా చుసుకోవాలన్నారు . ఆయన వెంట తహసిల్దార్ దయానందం ఆర్ ఐ శ్రీనివాస్ ఐకేపీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సుంచు లింగయ్యకు దళిత రత్న అవార్డు

మద్దిరాల /మే 20 :ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని చిన్ననేమీలా గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య కు ప్రజాసేవ కళాకారుల అభివృద్ధి కొరకు కృషి చేస్తున్న సేవలను గుర్తించి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఉత్సవా కమిటీ ఆధ్వర్యంలోదళిత రత్న అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉత్సవా కమిటీ చైర్మెన్ ఇటుక రాజు, మాదిగ సంఘాల ప్రధాన సలహాదరులు సంగీత రాజలింగం, కాంగ్రెస్ అధికార ప్రతినిధి విజయ్ కుమార్ మాదిగ కుల దండోరా అధ్యక్షులు కనక రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న ఎక్సైజ్ వాహనాల వేలం

తుంగతుర్తి . మే 20.ప్రభాతవార్త..



ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వాహనాలకు ఈనెల 22 న వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ రజిత తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎక్సైజ్ సూపరిం డెంట్ ఆదేశాల మేరకు తుంగతుర్తి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన వివిధ రకాల 20 వాహనాలను ఈనెల 22 న 10 గంటలకు వేలంపాట నిర్వహి స్తున్నామని తెలిపారు. ఇట్టివేలంపాటలో పాల్గొనే వారు నగం డబ్బులను డిపాజిట్ గా చెల్లించి పాల్గొనాలని కోరారు .

## కార్మికుల హక్కులను హరిస్తే సహించేది లేదు

చౌటుప్పల్, మే 20 ప్రభాతవార్త



కార్మికులు ఏళ్ల తరబడి ఉద్యమాలను నిర్వహించి సాధించుకున్న కార్మికుల హక్కులను హరించివేసేలా మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతుందని సిఐటియు జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు ఎండి.పాషా, జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ ఆరోపించారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం జాతీయ రహదారిపై సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే విడనాడాలన్నారు. సంఘటితంతోనే కార్మికుల న్యాయమైన హక్కులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బత్తుల దాసు, గడ్డం వెంకటేశం, జొన్నకంటి దేవయ్య, కలకుంట్ల శివకుమార్, బోయ యాదయ్య, ఎస్.కె.మదార్, కె.శ్రీనివాస్‌రెడ్డి,డ కిష్టయ్య, లక్ష్మయ్య, యాదమ్మ, రాజు, బాలమ్మ, యాదయ్య తదితరులున్నారు.

## బే షరతుగా నాలుగు కోడ్లను రద్దు చేయాలి:

హాలియా, ప్రభాతవార్త,

మే 20: నరేంద్ర మోడీ అనుసరిస్తున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడులుగా కుదించేదాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు డిమాండ్ చేశారు. మంగళవారం హాలియాలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి అనంతరం మాట్లాడుతూ ఎందరో ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని కార్మిక చట్టాలని కాలరాస్తూ 12 గంటల పని విధానంతో కార్పోరేట్ సంస్థల కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగంలో సుమారు 50 కోట్లకు పైగా కార్మికులు ఉన్నారని నరేంద్ర మోడీ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలతో వీరందరూ వీధిన పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ రక్షణ రంగంలో కూడా విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టడమేనని ఆవేదన వ్యక్తపరిచారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని అధికారంలోకి రాకముందు చెప్పిన మోడీ 11 సంవత్సరాలుగా సన్నా సిన్నా పరిశ్రమలలో కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారని మోడీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. జులై 9న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె రాజకీయాల కతీతంగా కార్మికులు, కర్షకులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్కే సైదుషియన్, రేవెల్లి వెంకటేశ్వర్లు, కారణం వెంకటయ్య, పొదిలి వెంకన్న, సయ్యద్, రాములు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నిడమనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నిడమనూరు ప్రభాతవార్త మే 20

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం జరగడంతో మంగళవారం నాగార్జునసాగర్ సభ్యులు కుందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి షార్ట్ సర్క్యూట్ జరగడానికి గల కారణాలను లైన్మెన్ బిక్షపతి అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. విద్యుత్ అధికారుల నిరక్ష్య కారణంగానే షార్ట్ సర్క్యూట్ జరిగిందని పిహెచ్సిలో అగ్ని ప్రమాదం సంభవించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో జరిగిన విషయాలను డాక్టర్ అరవింద్ ను అడిగి తెలుసుకున్నారు. నూతన నిర్మాణంలో ఉన్న పిహెచ్ సి వేగవంతం చేయాలని బిల్డింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు ఫోన్ చేసి మాట్లాడి అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణయ్య ఎండిఓ భువనగిరి రమేష్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ఎడవల్లి వల్లభ్ రెడ్డి , డాక్టర్ అరవింద్, జలీల్ పాషా, కొండ శ్రీనివాస్ రెడ్డి, ముంగి శివ మారయ్య చేకూరి వంశీ , రాజా రమేష్ శేషరాజు లక్ష్మీ ృ నరేష్, దాసు, మోరా శంకర్ బొల్లం శ్రీనివాస్ యాదవ్ వెంకట్ రెడ్డి , రమేష్, శంకర్ మైసయ్య, సైదులు, చరక శ్రీను సోమయ్య పిహెచ్ సి సిబ్బంది



## ఘనంగా ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

చౌటుప్పల్, మే 20 ప్రభాతవార్త



ప్రముఖ సినీ నటుడు నందమూరి తారక రామారావు జన్మదిన వేడుకలను మంగళవారం దండుమల్కాపురంలో ఎన్టీఆర్ అభిమానులు ముదిగొండ వెంకటేష్, దేవ శ్యామ్‌సుందర్ ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ తన నటనా ప్రతిభతో తెలుగు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారని, ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మూగ జీవాలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యకరమంలో అభిమానులు బుర్ర అయోధ్య, సందగళ్ల శేఖర్, పబ్బు శ్రీనివాస్, ఎండి.షాదిక్, దొడి లింగస్వామి, చందుపట్ల సాయినేత, కృష్ణమూర్తి, కిష్టయ్య, పంతంగి మధు, మహంకాళి జితేందర్, అజ్జు, అబ్బాస్, మహేష్ తదితరులున్నారు.

## చౌటుప్పల్ నూతన తహశీల్దార్‌గా వీరాబాయి

చౌటుప్పల్, మే 20 ప్రభాతవార్త




చౌటుప్పల్ మండల నూతన తహశీల్దార్‌గా వీరాబాయి మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లాలో పనిచేస్తూ బదిలీపై చౌటుప్పల్‌కు వచ్చారు. చౌటుప్పల్ తహశీల్దార్‌గా పనిచేసిన ఎస్.హరిక్రిష్ణ బదిలీపై గుండాల మండలానికి వెళ్లారు. కాగా నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన వీరాబాయికి మండల డిప్యూటీ తహశీల్దార్ సిద్దార్ధరెడ్డి, ఆర్ఐ బాణాల రాంరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీలక్ష్మి, కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నూతన తహశీల్దార్ వీరాబాయి మాట్లాడుతూ నిత్యం ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, మే 20 ప్రభాతవార్త



ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసేలా కేంద్రాల నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ అన్నారు. నారాయణపురం మండలంలో ఏర్పాటు చేసిన పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆమె సందర్శించారు. రికార్డులను తనిఖీ చేశారు. కాంటాలు చేస్తున్న తీరును పరిశీలించారు. వాతావరణంలో మార్పులను దృష్టిలో పెట్టుకుని కాంటాలను మరింత వేగవంతం చేయడంతో పాటు కొనుగోలు చేసిన ధాన్యంను సైతం వెంటనే మిల్లులకు తరలించాలన్నారు. వాహనాల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఆర్ఐ జబోరోద్దీన్, ఎఆర్ఐ పాండు తదితరులున్నారు.




## కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

తిప్పర్తి మే 20 ప్రభాతవార్త




కార్మికులను బానిసలుగా చేసేటటువంటి లేబర్ కోడ్స్ ను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని చేయాలని సిఐటియు తిప్పర్తి మండల కన్వీనర్ భీమగాని గణేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుమంగళవారం తిప్పర్తి మండల కేంద్రంలో సిఐటి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తున్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు. ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాలు బేరమాడే హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కనీస వేతనం 26000 అమలు చేయాలని స్కీం వర్కర్లను పర్మినెంట్ చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆశ వివోఏ మధ్యాహ్న భోజనం అంగన్వాడి వర్కర్స్ లో సమస్యలు పరిష్కరించాలని అసంఘటితరంగా కార్మికులకు రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మంత్రాల మంగమ్మ కంచర్ల జానయ్య పాలడుగు చంద్రయ్య టి పార్వతమ్మ అవుట సైదులు వెంకన్న పరశురాములు మరియమ్మ పత్తిపాటి సైదులు ఎలుక కోటిరెడ్డి యాదయ్య ఎల్లమ్మ నిర్మల జి.యాదమ్మ అరుణ పుష్పలత ధనమ్మ యాదయ్య జానయ్య శివ వెంకటమ్మ పద్మ రాజు సైదులు రవి పరమేష్ నాగమ్మ బుజ్జమ్మ మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గుర్రం సత్యనారాయణరెడ్డి జన్మదిన వేడుకలు

సూర్యాపేట టౌన్, మే 20 ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నాయకులు , కార్యకర్తలు ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ భవిష్యత్ లో రాజకీయంగా , వ్యాపారపరంగా మరింత వృద్ధిలోకి రావాలని అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు.



# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట

)కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, ఏ ఐ టి యూ సి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండు వద్ద సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్ టి యు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నారు. కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయి. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంబంగా ఉన్న ప్రభుత్వరంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మికోద్యమం మీద, కార్మిక ఐక్యత మీద దాడి చేస్తుంది. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికోద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుంది. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాల కాలంలో రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందన్నారు. రైతాంగం పోరాటం సందర్భంగా ఇచ్చిన ఈ ఒక్క హామీని నేటికీ అమలు చేసిన పాపాన పోలేదన్నారు. స్వామినాథన్ సిఫారసులు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ




చట్టానికి రోజురోజుకు నిధులు తగ్గిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆరోపించారు. రెండు పూటలా ఉపాధి కార్మికులు హాజరు వేయాలని నిబంధన మూలంగా కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన చేశారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇచ్చి ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏం. రాంబాబు , సాయి కుమార్, శివ కృష్ణ, దానేలు, వీరయ్య, కస్తూరి, ఏఐటీయూసీ జిల్లా నాయకులుచామల అశోక్. షేక్ లతీఫ్ బురా వెంకటేశ్వర్లు నిమ్మల ప్రభాకర్ ఎస్ రాఘవరెడ్డి, ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు ఐఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామా నర్సి రెడ్డి, సూరారపు లక్ష్మణ్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బండారి సైదులు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు, ఐ ఎఫ్ టి యు నాయకులు వీరబోయిన రమేష్ పుల్లూరు సింహాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పులుసు సత్యం, జంపాల స్వరాజ్యం పాల్గొన్నారు.

# అంబేద్కర్ బొమ్మ వద్ద ఐ ఎఫ్ టి యు ధర్నా

మద్దిరాల/ మే 20:ప్రభాత వార్త:

మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మంగళవారం నాడు మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ వద్ద ఐఎఫ్ టి యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మంగళవారం జరగాల్సి న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జాతీయ కార్మిక సంఘాలు జులై 9కి వాయిదా వేసి మంగళవారం నాడు నిరసన దినంగా పాటించాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీ సభ్యులు సామ నర్సి రెడ్డి, నాగెల్లి రామ నర్సయ్య పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వర్గ ప్రయోజనాలను కార్పొరేట్ లకు, బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెట్టారని, కార్మిక వర్గాన్ని విస్మరించారని అన్నారు. కార్మిక చట్టాలు ఎంతో కొంత కార్మికులకు ఉపయోగపడ్డాయని కోడ్ లు అమల్లోకి వస్తే కార్మికుల జీవన్మరణ సమస్యగా మారి ట్రేడ్ యూనియన్ ల భవిష్యత్తు అందకారంగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కనీస వేతనాలను సవరించకుండా సంవత్సరాల కొద్ది వాయిదాల వేస్తూ కార్మికుల పొట్టలను కొడుతున్నారని, కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ఒక్కొక్కటి ప్రైవేటీకరణ చేస్తూ క్రమంగా రిజర్వేషన్లకు వేతం పెట్టనున్నారని, భవిష్యత్తులో ఉద్యోగ భద్రత అనేది




ఉండబోదని అన్నారు. హమాలి, ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్ప చెప్పే ఆలోచనను విరమించుకోవాలని, సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులను, కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ను, గ్రామపంచాయతీ కార్మికులను, ఆశ, అంగన్వాడీలను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని మోడీ ప్రభుత్వం మేడలు వంచాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) మండల అధ్యక్షులు మరికంటి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు మాతంగి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు నాగేల్లి వెంకన్న, రాంపాక ఎంకన్న, హమాలీ యూనియన్ నాయకులు పోతరాజు సతీష్, బుద్ధ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులతో గ్రామాలు అభివృద్ధి చెందాలి

## - ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ

మేళ్లచెరువు మే 20 ప్రభాతవార్త

మండలంలోని వేపలమాదారం గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనులను, నర్స రీలను, హరితహారం మొక్కలను, పల్లె ప్రకృతి వనములను, సెగ్రిగేషన్ షెడ్లను, పురవీధుల పారిశుద్ధ్య కార్యక్రమాలను ఎంపిడివో ఖాజా అజ్గర్అలీ పరిశీలించారు. ఈ



సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ఉపాధి హామీ నిధులతో గ్రామా లు, వ్యవసాయ భూములు, నిరుపేద కూలీలు అభివృద్ధి చెందాలని, నిధులను సద్వినియోగం చేయాలని కోరారు. ఈ కార ్యక్రమాలలో కార్యదర్శి పందిళ్లపల్లి గురవారెడ్డి, గ్రామ పంచాయితీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జూ.ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు

మేళ్లచెరువు మే 20 ప్రభాతవార్త




మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జూనియర్ ఎన్టిఆర్ అభిమాన సంఘాల ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టిఆర్ పుట్టినరోజు వేడుకలను, రక ్తదాన శిబి రములను, పలు రకాల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్య క్రమాలలో బొగ్గవరపు గోపి, సాతులూరి నితిన్, వివేక్, రాజేష్, మధు, విజయ్, రాకేష్, కార్తీక్, సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాల ల్యాబ్ మెడికల్ ఆఫీసర్ నవీర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తహసిల్దార్ బాధ్యతలు స్వీకరించిన శ్యాంసుందర్ రెడ్డి

బీబీనగర్, మే 20 ప్రభాతవార్త:

మండల తహసిల్దార్ గా పి. శ్యాంసుందర్ రెడ్డి మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. సూర్యాపేట మండల తాహసిల్దార్ గా పనిచేసి బదిలీపై బీబీనగర్ మండల తహసిల్దార్ బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీధర్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. డిప్యూటీ తాహసిల్దార్ గా పనిచేస్తున్న భగత్ ఇంచార్జ్ తహసిల్దార్ గా కొనసాగారు.



# కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

## టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలి

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీస్ డిపార్ట్మెంట్ , విత్తన డీలర్లకు నకిలీ విత్తన అమ్మకాలపై నివారణ చర్యల నిమిత్తం జిల్లా సీడ్ టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోవు వానాకాలం 2025 26 సంవత్సరానికి గాను వ్యవసాయ శాఖ తరపున ముందస్తు ప్లానింగ్ లో భాగంగా సూర్యాపేట జిల్లాలోని విత్తన డీలర్లకు విత్తనాలు అందుబాటులో ఉంచవలసిందిగా కోరుతూ, నకిలీ విత్తనాలు అమ్మకుండా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందుబాటులో తీసుకొస్తూ గ్రామాలలో నకిలీ విత్తనాలు తీసుకో వచ్చినట్లు గమనించినట్లయితే వెంటనే కంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 కు సమాచారం అందించాలని అలాగే నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పిడి యాక్ట్ కూడా పెట్టాలని టాస్క్ ఫోర్స్ టీం లకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం వ్యవసాయ శాఖ పథకాల పైన మండల వ్యవసాయ అధికారులకు విస్తరణ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను ఫార్మర్ రిజిస్ట్రీ ప్రోగ్రాంలో అందర్నీ పాల్గొని అందరు కూడా ఈ ఫార్మర్ ఐడిని పొందవలసిందిగా ఆదేశించారు. ఈ ఐడి ద్వారా సెంట్రల్ గవర్నమెంట్ పథకాలకు అర్హులవుతారు కాబట్టి జిల్లాలోని అందరూ రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి వద్దకు వెళ్లి ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేసుకోవాల్సిందిగా కలెక్టర్ కోరారు. సబ్సిడీపై జిలుగు విత్తనాలు సూర్యాపేట జిల్లాకు 1500 కింటాలు 50!! సబ్సిడీపై సరఫరాకు సిద్ధంగా ఉన్నవని ఇట్టి విత్తనాలను మండల వ్యవసాయ అధికారి సూచించినటువంటి సేల్ పాయింట్స్ వద్ద తీసుకోవలసినదిగా రైతలకు కలెక్టర్ కోరారు .వానకాలం సీజన్ కు సరిపడా విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచవలసిందిగా కలెక్టర్ వ్యవసాయ శాఖను ఆదేశించారు .హార్టికల్చర్ డిపార్ట్మెంట్ , అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కోసము రైతులను ఎంపిక చేయవలసిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి , జిల్లా ఉద్యాన అధికారి నాగయ్య , కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి , మండల వ్యవసాయ అధికారులు, ఉద్యాన అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, సూర్యాపేట జిల్లా విత్తన డీలర్లు , ఆర్టికల్చర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు త్వరగా పూర్తి చేయాలి

### టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి

### .జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*మద్దిరాల మే 20: ప్రభాతవార్త:*

ధాన్యం కొనుగోలు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారనాడు మద్దిరాల మండల కేంద్రంతో పాటు రామచంద్రపురం ఐకెపి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యంలో తాలు, గడ్డి లేకుండా తూర్పరా పోస్తేనే ధాన్యం నాణ్యతగా ఉంటాయని అన్నారు. అకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని కాంటా వేయగానే వెంటనే ధాన్యం లారీలకి లోడ్ చేయాలని తెలిపారు. లారీలను సర్దుబాటు చేస్తామని అలాగే మీకు అందుబాటులో ఉన్న లారీలను సర్దుబాటు చేసుకోవాలని సాధ్యమైనంత తొందరగా కేంద్రాలలో ఉన్న మొత్తం ధాన్యం కొనుగోలు చేసి కొనుగోలు కేంద్రాలను ముసివేయాలని సూచించారు. రైతులతో మాట్లాడుతూ రెండు మూడు రోజులలో అన్ని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం పూర్తిగా కొనుగోలు



చేస్తామని రైతులకి భరోసానిచ్చారు. ఆయా కేంద్రాలలో రికార్డులను పరిశీలించి ఎన్ని లోడ్లు తరలించారు ఇంకా ఎన్ని లోడ్లకి సరిపోను ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని నిర్వాహకులని అడిగి తెలుసుకున్నారు. ఐకెపి మద్దిరాల ఏం స నుండి 4500 క్వింటాలు, ధాన్యం మిల్లుకి ఎగుమతి చేయటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సివిల్ సప్లై కార్పొరేషన్ డియం ప్రసాద్, తహసీల్దార్ అమీన్ సింగ్, ఇంచార్జి లు నాగార్జున, సంఘం సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారూ

# 3 సంవత్సరాలలో ఎస్ .ఎల్. బి సి. సొరంగం పనులను పూర్తి చేస్తాం

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి

### కోమటిరెడ్డి వెంకటరెడ్డి

*కనగల్( నల్లగొండ) ప్రభాతవార్త మే 20*



మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .ఎడవెల్లి గ్రామ చెరువు కు సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులను ప్రారంభించారు. జిల్లా రైతాంగం ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా జి .యడవల్లి చెరువు తూము ,ఇతర పనుల మరమ్మతుకు గాను కోటి రూపాయలను డి ఎం ఎఫ్ టి ద్వారా మంజూరు చేయడమే కాకుండా, బుధవారం నుండి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 4000 కోట్ల రూపాయల వ్యయంతో ఎస్ఎల్ బిసీ సొరంగం పనులు చేపట్టడం జరిగిందని ,అయితే అటువైపునుండి సొరంగం కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయినప్పటికీ తిరిగి పనులను ప్రారంభించి మూడు ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని చెప్పారు. ఎడవల్లి గ్రామంలో 4 కోట్ల రూపాయల వ్యయంతో 80 మందికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరిగిందని చెప్పారు. దీనితోపాటు, 5 కోట్ల రూపాయలతో బీటి రోడ్లు, 30 లక్షల తో డ్రైనేజీ మంజూరు చేశామని తెలిపారు. ఎడవల్లి చెరువు మరమ్మతు పనులను నాణ్యతగా చేపట్టాలని, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు .కనగల్ ఆస్పత్రిలో గ్లూకోమా కంటి పరీక్షలకై అధునాతన యంత్రం ఏర్పాటు చేయడం జరిగిందని ,జిల్లా ఆస్పత్రి మాదిరిగా కనగల్ ఆసుపత్రిని తీర్చిదిద్దడం జరిగిందని వెల్లడించారు. కనగల్ మండల మహిళా సమాఖ్య సభ్యులకు అయిటి పాములలో లాగే సోలార్ విద్యుత్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు . ఏవైనా సమస్యలు ఉంటే మండల ప్రజలు తన దృష్టికి రావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఉదయసముద్రం, బ్రాహ్మణ వెల్లేముల తదితర ప్రాజెక్టుల ద్వారా నీరు వృధా కాకుండా ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ తో పాటు, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించి నీటి సద్వినియోగానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు .ఇందులో భాగంగా ఎడవల్లి చెరువు తూము గండి వల్ల నీరు వృధా అవుతున్నదని తెలుసుకొని ఆ చెరువు పనులు మరమ్మతుకు మంత్రి ఆదేశాలతో నిధులు మంజూరు చేయడం జరిగిందని, వచ్చే వానకాలం నాటికి మరమ్మతులను పూర్తి చేసి రైతుల కు చెరువు నుండిపూర్తి స్థాయిలో నీరు పొందే విధంగా చర్యలు తీసుకుంటామని, అధికారులు నిర్దేశించిన సమయంలో నాణ్యతతో పనులు పూర్తి చేయాలన్నారు. 30 లక్షలతో ఎడవల్లి గ్రామానికి డ్రైనేజీని మంజూరు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. గ్రామ పెద్ద, నాయకులు అనంతరెడ్డి మాట్లాడుతూ ఎడవల్లి చెరువు గండిని పూడ్చేందుకు అడిగిన వెంటనే కోటి రూపాయలు మంజూరు చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. దొరేపల్లి వరకు నిర్మిస్తున్న రోడ్డు లో భాగంగా మిగిలిపోయిన పనులను, అలాగే లక్ష్మీ దేవి గూడెం వరకు నిర్మించే రోడ్డు బ్యాలెన్స్ పనులను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇంచార్జ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ నారా యణ్ అమి త్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నెహ్రూ, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, తహసిల్దార్ పద్మ, ఇంజనీరింగ్ అధికారులు , ఉన్నారు.

# నందికొండ మున్సిపాలిటీ నిర్లక్ష్యపు నీడలో నాగార్జున సాగర్

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 20*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని బావి తరాలు బాగుండాలని ఉద్దేశ్యం తో పర్యావరణ పరిరక్షణ పేరుతో ప్లాస్టిక్ కవర్ల వాడకం తగ్గించాలని మునిసిపాలిటీ సిబ్బంది ఎంత ప్రచారం చేసినప్పటికీ ప్రజలు మాత్రం అవి ఏమి పట్టించుకోకుండా ప్లాస్టిక్ కవర్ల విరివిగా వినియోగించటం విస్మయానికి గురి చేస్తుంది. అంతేకాకుండా కొన్ని వార్డుల్లో ని కొంతమంది ప్రజలు ప్లాస్టిక్ కవర్ల చెత్త వాహనం లో వేయకుండా ప్రహరి గోడల అవతల వేయటం జరుగుతుంది, చెత్త వాహనం రెండు రోజులకొకసారి వస్తున్న కొంతమంది ప్రజలు నిర్లక్ష్యంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించటం సమంజసం కాదని అంతేకాకుండా గత ప్రభుత్వం హయాంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ ను ప్రక్షాళన భాగంలో గుత్తేదారులు చేపట్టిన పనులు అస్తవ్యస్తంగా ఉండడమే కాకుండా



వేసిన రోడ్లు ఒక వర్షానికే కంకర తేలటం పగుళ్ళ ఏర్పడటం జరుగుతుంది రహదారి వెంట వెళ్ళే పాదచారులు, వాహన దారలు ముక్కు మూసుకొని వెళ్లే దౌర్భాగ్యం కలుగుతుందని అధికారులకు కాలనీ వాసులు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఇది మా పని కాదు అన్నట్లుగా చూసి చూడనట్టు గా వెళుతున్నారని మొక్కు బడి తంతుగా పొంగి పొర్లుతున్న చుట్టూ ప్రదేశంలో బ్లీచింగ్ పౌడర్ చల్లి పోతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం మాత్రం చూపటం లేదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా మౌళిక సదుపాయాల కల్పన విషయంలో రాజీపడకుండా అధికారులు ప్రజలలో నమ్మకం కలిగే విధంగా చూడాలని ప్రభుత్వం సమీక్షలు జరుపుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను, ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిర్మూలించి ప్రజలలో చైతన్యం కలిగే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభం

*మేళ్లచెరువు మే 20 ప్రభాతవార్త*



స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం శ్రీహనుమాన్ జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. కలశస్థాపన, అఖండ దీపారాధన, పుణ్యా హవచనం, కంకణ ధారణ, హనుమా చాలీసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేక ములు, సింధూరంతో అనేక రకాల పుష్ప మాలలతో అలంకరణ, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత



ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజకుమార్, సుదర్శనం మోహన కృష్ణమాచార్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్ లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో మంగళవారం హనుమా చాలీసా పారాయణములు, అర్చనలు, అభిషే కములు, హారతులు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు ,చెట్లూరి వాసుదేవాచార్యులు, బట్టర్ శేషు, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్య, మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో సామాన్యులకు రక్షణ కరువైంది

*రామన్నపేట, మే20 ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు రక్షణ లేకుండా పోయిందని, రోజురోజుకు మహిళలపై అఘాయిత్యాలు పెరిగి పోతున్నాయని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తెలిపారు. మంగళవారం మల్లికార్జున గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందు చూపుతో వెళ్లకుండా అనాలోచిత మైన నిర్ణయాలతో పేద రైతులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, వారి ఉసురు ఈ ప్రభుత్వానికి తగిలి తీరుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టించి పని చేసిన రైతు అకాల వర్షాలకు పంట నష్టపోతే ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించలేదని గత్యంతరం లేని పరిస్థితుల్లో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రైతులు మిల్లర్లను ఆశ్రయిస్తే వారు ఐదు కిలోల వరకు కోత పెడుతున్నారని, కొనుగోలు కేంద్రాలకు వెళ్తే అక్కడ లారీల కొరత, గన్ని బ్యాగుల కొరత తీవ్రంగా ఉందని, వీటన్నిటికీ కారణం అధికార పార్టీ నాయకులు కొందరు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ అక్రమ వ్యాపారానికి తెరలేపారని ఆరోపించారు. సన్న రకం బియ్యానికి బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినా నేటికీ ఏ ఒక్క రైతుకు బోనస్ ఇవ్వలేదన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని, సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి నిర్బంధం విధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోశబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీలా దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ సాల్వేరు అశోక్, నాయకులు ఎస్.కె చాంద్ , అంతటి రమేష్ ,బత్తుల వెంకటేష్, ఎండి ఆమీర్ ,బదుల రమేష్ , బాలగోని శివ, మిర్యాల మల్లేష్, జాడ సంతోష్, గురజాల మహేష్ రెడ్డి పాల్గొన్నారు

# బొడ్రాయి మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కొండమల్లేపల్లి,20మే,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి(నాభిశిల) ప్రతిష్ట పండుగ వేడుకల్లో మంగళవారం దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు.మన సంస్కృతి సాంప్రదాయాలను, పండుగలను నిర్వహించుకోవడంద్వారా బంధాలు ఏర్పడటంతోపాటు ఐక్యత పెంపొందుతుందని అన్నారు.అనంతరం జ్యోతిపురి తండాలో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.మార్గమధ్యలో పని చేస్తున్న ఉపాధిహామీ కూలీలతో ముచ్చటించి,వారి సమస్యలను అడిగి తెలుసుకుని,సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ.సిరాజ్ఖాన్,పిఏసిఎస్ చైర్మన్ డా.వేణుధర్రెడ్డి,ఆలయకమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి,మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమనరెడ్డి,చెన్నారం మాజీ సర్పంచ్లు ఎడ్ల కళావతి దామోదర్రెడ్డి,లాలునాయక్,మాజీ ఎంపిటిసి జగన్నాయక్,మైనార్టీ నాయకుడు కబీర్,రాములునాయక్,భీంసింగ్,గురువాచారి,పరి వ్రార్నా చారి, తుకారాంనాయక్, రమేష్నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలే ఊపిరిగా సిపిఐ ప్రయాణం



**కొండమల్లేపల్లి,20మే,ప్రభాతవార్త:** ప్రజా ఉద్యమాలే ఊపిరిగా,పోరాటాలే ప్రాణంగా గత 100 సంవత్సరాలుగా సిపిఐ ప్రయాణిస్తుందని పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి వల్లా దేవేందర్రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని చెన్నమనేనిపల్లి సిపిఐ గ్రామశాఖ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఓట్లు,సీట్లతో సంబంధంలేకుండా ప్రజా సమస్యలే ఎజెండాగా నిత్యం ప్రజలమధ్య నిలబడిపోరాడే పార్టీ సిపిఐ అని,శ్రమకు తగ్గ ఫలితం దక్కాలని, దున్నేవాడికే భూమి కావాలని,దోపిడీకి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాలను ఏకంచేసి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన పార్టీ సిపిఐ అన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో ప్రజా సమస్య లను విస్మరించి,పేదవర్గాల నడ్డివిరిచేవిధంగా గ్యాస్ సిలిండర్ధరను పెంచడం అన్యాయమన్నారు. కాంగ్రెస్పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్రెడ్డి,సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరాచారి,మండల నాయకులు శ్రీనివాస్,కల్లు చరణ్రెడ్డి,గ్రామశాఖ కార్యదర్శి కత్తుల భిక్షమయ్యయ,మల్లయ్య,దుర్గయ్య,సైదయ్య,చిన్న ఇద్దయ్య,మంగమ్మ, నాగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## పాముకాటుతో మహిళ మృతి

**భువనగిరి, మే 20 ప్రభాతవార్త**

ని ఫైల్వాన్ పురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలు మద్ది అరుణమ్మ (58) మంగళవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు ఇంట్లో తెలుస్తుండగా పాము కాటు వేసిందని ఇంటి ప్రక్కన ఉన్న మద్ది మల్లారెడ్డి కి సమాచారం ఇవ్వగా అతను ఆమె కుమారులకు సమాచారం అందించగా 108 వాహనంలో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అటు నుండి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినది. మృతురాలికి మద్ది మధుసూదన్ రెడ్డి, మద్ది మాధవరెడ్డిలు ఇద్దరు కుమారులు వీరు వృత్తిరీత్యా భువనగిరి ఉప్పల్లో ఉంటున్నారు. మద్ది మధుసూదన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**ఆత్మకూరు(ఎం) మే 20 ప్రభాతవార్త:**

గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిపిఓ సునంద అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. వీధుల వెంట చెత్త చెదారం వేయొద్దని సూచించారు. ఇంటి ఆవరణలో నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. కార్యదర్శులు, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో మురుగు కాల్వలు, వీధులు, శుభ్రం చేసి పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ాఘవాపురం గ్రామ పంచాయతీని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీవో రాముల నాయక్, ఎంపీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తిరంగా యాత్ర

**భువనగిరి రూరల్ మే 20 ప్రభాతవార్త:**

ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద స్థావరాలను నిర్విఘ్నంగా ధ్వంసం చేసే విధయ విజయం సాధించిన భారత దేశ ఆర్మీ త్రివిధ దళాల సైనికులకు మద్దతుగా మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన తరంగ యాత్రలో ర్యాలీ నిర్వహించారు. అమరులైన భారత సైనికులకు జోహార్లు, ఉగ్రవాదాన్ని అంతం చేయడమే ప్రథమ లక్ష్యమని యుద్ధ వీరులకు మేము సైతం మద్దతు తెలుపుతామని నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ నుంచి వినాయక చౌరస్తా వరకు ఘనంగా తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు. యాత్రలో బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్, గూడూరు నారాయణరెడ్డి, బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి:

### జిల్లా న్యాయ సేవ కార్యదర్శి మాధవి లత

**భువనగిరి రూరల్ మే 20 ప్రభాతవార్త**

:జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు మంగళవారం న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మాధవి లత ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలోని జగదేవ్ పూర్ రోడ్డులో అసంఘటిత కార్మికులకు, హుస్సేనాబాద్ ఐకెపి సెంటర్ లో పనిచేస్తున్న వ్యవసాయ కార్మికులకు చట్టపరమైన హక్కులు, ఇ శ్రమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు.కార్మికులు గుర్తింపు కార్డులను తీసుకున్నట్లయితే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాలపై లబ్ధి పొందవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్.జైపాల్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.శంకర్, న్యాయ సహాయ న్యాయవాదులుప్రకాష్ రెడ్డి, రాజశేఖర్, నాగరాజు, సాయి శ్రీనివాస్ లు, పి. ఎల్. వి బి. రాంబాయి పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చడంలో పాలకవర్గాలు విఫలం

**గుండాల, మే 20 ప్రభాతవార్త:**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం అయ్యాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర ఆరోపించారు. మంగళవారం .గుండాల లో నిర్వహించిన సిపిఐ మండల కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన ఆమె నేటికీ నెరవేరడం లేదని , బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి కుటుంబానికి 15 లక్షల ఇస్తానన్న మాట ఏమైందని ఆయన ప్రశ్నించారు. సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారెంటీలలో భాగంగా రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని, గ్యాస్ సబ్సిడీ పూర్తిస్థాయిలో పడటంలేదని ,ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన వారందరికీ గ్రామ సభ ద్వారా ఎంపిక చేయాలని ,రైతులకు నాణ్యమైన విత్తనాలను సబ్సిడీ ద్వారా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో గుర్రం మోహన్రె డ్డి సిపిఐ మండల సహాయ కార్యదర్శి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు ఉప్పుల కొమరయ్య యాదవ్, బద్దులశీను, గూడపు వెంకటయ్య , బిక్షం, ఎస్ .బిక్షం, టి. యాదయ్య, బోయిని యాదయ్య, ఎస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలి



**చింతపల్లి,20మే,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని,విద్యార్థులకు నూతన పద్ధతులద్వారా బోధించాలని చింతపల్లి ఎంఈవో నీరుడు అంజయ్య అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వెంకటేశ్వరనగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ శిభిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.మార్పులకుఅనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన విధానాన్ని ఎప్పటికప్పుడు మార్చుకుంటూ విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపర్చాలని,లోపాలను సరిచేస్తూ శిక్షణ ఇవ్వాలన్నారు.బోధనలోని మెలకువలను 8 మంది మండల రిసోర్స్ పర్సన్ల ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.102మంది ఉపాధ్యాయులు శిక్షణలో పాల్గొన్నట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ముసిని కృష్ణమ్మ,రిసోర్స్ పర్సన్స్ వాసుదేవరెడ్డి, శ్రీరాములు, కృష్ణారెడ్డి,సుగుణ,హనుమంతు,ఉపేందర్రెడ్డి,ప్రభాకర్రెడ్డి,శ్రీధర్,వివిద పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రామశాఖ సమావేశాలు



**చింతపల్లి,20మే,ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ్రామశాఖ సమావేశాలు కొనసాగుతున్నాయి.సమావేశాల్లో భాగంగాద మంగళవారం మండలపరిధిలోని నసర్లపల్లి గ్రామశాఖ సమావేశం మారయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల కార్యదర్శి పోలె వెంకటయ్య హాజరై మాట్లాడుతూ జూన్ 9న మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్లో మండల మహాసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సభకు ఎమ్మెల్సీ సత్యం,మాజీ ఎమ్మెల్యే వుజ్జిని యాదగిరిరావు హాజరవుతున్నట్లు తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింహ, వెంకటయ్య,ఎల్లయ్య, రాములు,శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద దళిత విద్యార్థి మృతి

**ప్రభాతవార్త నకిరేకల్ మే 20**

ఈరోజు చందుపట్ల గ్రామానికి చెందిన నిరుపేద దళిత కుటుంబానికి చెందిన జిల్లా వర్షిత 17 సంవత్సరాలు గత మార్చిలో జరిగిన 10



తరగతి పరీక్షల్లో 510 పైగా మార్కులు సాధించి మంచి భవిష్యత్తు ఉందని సంతోషంగా ఉన్న ఆ కుటుంబంలో క్షణికావేశం లో ఆత్మహత్య చేసుకుని మృతి చెందడం తో శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు దాహణసంస్కారాల నిమిత్తం ఐదు వేల రూపాయలు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షుడు రంగారెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు,పందిరి నాగయ్య , జిల్లా బాబు , జిల్లా రామలింగయ్య , కొత్తపల్లి సతీష్ , జయ ప్రకాష్ , శరత్ కుమార్ , సైదులు , ఉమేష్ , గణేష్ , రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.